RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 41 ISSUE NO : 41 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | మంగళవారం, జూలై, 29 , 2025 Tuesday, July, 29, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### పహల్గామ్ ఉగ్రవాదుల హతం నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం

శ్రీనగర్, : జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌం టర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది.



## ఆపరేషన్ సిందూర్..

## 100కి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం

## రాజ్‌నాథ్ సింగ్

దిల్లీ: పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. పహల్గాం ఉగ్రదా డికి ప్రతీకారంగా పాకిస్థాన్‌ను వణికిం చిన 'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెం టులో వాడీవేడి చర్చ మొదలైంది. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లా డుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టామన్నారు. "మే 7 రాత్రి భారత బలగాలు తమ శక్తి, సామర్థ్యాలు చాటిచెప్పాయి. పీవోకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపారు. మన సైనికులు ఏడు ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశారు. సిందూర్ అనేది వీరత్వానికి, శౌర్యానికి ప్రతీక. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సైన్యానికి అభినందనలు. దేశ ప్రజలను రక్షించడం మా ప్రభుత్వ బాధ్యత. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం మనపై దాడికి దిగింది. దాయాది దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. మన సైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌లోని మిసైల్ లాంఛింగ్ స్టేషన్ ధ్వంసమైం ది. శత్రువుల దాడులను భారత రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. మన వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచ మంతా చూసింది. ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా సైనికులు దాడులు జరిపారు. ఉగ్ర శిబిరాల్లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదులను హతమార్చాం. భారత దాడులను అనేక దేశాలు సమర్థించాయి.



## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

### గతేడాది పోలిస్తే పెరిగిన వినియోగం సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండిలి వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్

హైదరాబాద్, తెలంగాణ దిశ : గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లా డుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,



### - తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయండి
### - కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన బండి సంజయ్
### - రూ.113 కోట్లతో సీఆర్ఐఎఫ్ ప్రతిపాదనలను అందజేసిన బండి సంజయ్
### - త్వరలోనే సీఆర్ఐఎఫ్ నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడి

## కరీంనగర్-జగిత్యాల విస్తరణ పనులను ప్రారంభించండి

కరీంనగర్ జూలై 28, తెలంగాణ దిశ : దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్-జగిత్యాల విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజప్తి చేశారు.న్యూఢిల్లీలో నితిన్ గడ్కరీని కలిసిన బండి సంజయ్ కుమార్ కరీంనగర్-జగిత్యాల విస్తరణ పనులతోపాటు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ (సీఆర్ఐఎఫ్) మంజూరు అంశాలపైనా చర్చించారు. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం గత ఎన్నికలకు ముందే కేంద్రం రూ.2151 కోట్ల 35 లక్షల నిధులతో ప్రతిపాదనలు రూపొందించిన విషయాన్ని గుర్తు చేశారు.



## సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

### కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరాష్ నిరసన

**సంగారెడ్డి, తెలంగాణ దిశ :** సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు.

# బీసీ బిల్లు ఆమోదానికి ఆగస్టు 5,67 తేదీల్లో జాతీయ స్థాయి కార్యాచరణ

## రాష్ట్రపతిపై ఒత్తిడికి మంత్రివర్గం నిర్ణయం - ఆగస్టు 5న పార్లమెంట్ లో వాయిదా తీర్మానం - 6న ధర్నా.., 7న రాష్ట్రపతికి వినతి

**హైదరాబాద్, జూలై 28, (తెలంగాణ దిశ) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. క్యాబినెట్ సమావేశం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో బీసీల రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను నిర్ణయించుకున్నామన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ఆగస్ట్ 5వ తేదీన బీసీల రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యానికి నిరసన తెలిపేందుకు పార్లమెంట్ లో పార్టీ ఎంపీల ద్వారా వాయిదా తీర్మానం ఇవ్వాలని కేబినేట్ నిర్ణయించిందన్నారు. ఆగస్ట్ 6వ తేదీన రాష్ట్రంలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులందరితో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. మరుసటి రోజున ఆగస్ట్ 7వ తేదీన ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు దాదాపు 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం కోరుతూ వినతి పత్రం అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రాజకీయ ప్రాతినిథ్యం కల్పించాలని ఈ ఏడాది మార్చిలోనే అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించిందన్నారు. విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరో బిల్లును అదే రోజున ఆమోదించిందన్నారు. మార్చి 17న తెలంగాణ అసెంబ్లీ, మార్చి 18న తెలంగాణ కౌన్సిల్ ఆమోదించిన ఈ రెండు ఈ బిల్లులు మార్చి 22న రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపించిందన్నారు.

మార్చి 30న ఈ బిల్లులను రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతి ఆమోదానికి పంపించారని, ఇప్పటికీ ఆ బిల్లులు రాష్ట్రపతి వద్దే పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల పెంపు నిర్ణయంపై రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ ముడిపడి ఉందని, మూడు నెలల్లోనే ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర హైకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. ఈ నెలాఖరులోపు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించిందన్నారు. అందుకే బీసీల రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని రాష్ట్ర కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. మరో వైపు గతంలో పదేండ్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ బీసీలకు తీరని ద్రోహం చేశారని పొన్నం విమర్శించారు. అన్ని సామాజిక వర్గాల రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటకూడదని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో ప్రత్యేక నిబంధనను పొందుపరిచారని, కేసీఆర్ తెచ్చిన ఈ చట్టం బీసీల రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారిందన్నారు. కేసీఆర్ బీసీలకు చేసిన ద్రోహాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జూలై జులై10వ తేదీన జరిగిన కేబినేట్ మీటింగ్ లో ఆ చట్టాన్ని సవరించాలని నిర్ణయం తీసుకుందన్నారు. చట్ట సవరణ చేస్తూ ఆర్డినెన్సు తీసుకురావాలని తీర్మానించిందన్నారు. చట్టంలో




ఉన్న 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ నిబంధనను ఎత్తి వేసేలా సవరణ ఆర్డినెన్స్ ఫైల్ ను జూలై 14వ తేదీన ప్రభుత్వం గవర్నర్ కి పంపించిందన్నారు. ఈ ఆర్డినెన్స్ ఫైలును కూడా గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపించినట్లు ప్రభుత్వానికి సమాచారం అందిందన్నారు. అందుకే బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్ ను వెంటనే ఆమోదించాలని రాష్ట్ర కేబినేట్ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయటంతో పాటు ఆగస్ట్ 5, 6, 7 తేదీల్లో జాతీయ స్థాయిలో అవసరమైన కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. అదే విధంగా రవాణా శాఖ కు సంబంధించి రాష్టంలో ఉన్న అంత రాష్ట్ర చెక్ పోస్టులను రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో మొత్తం 15 చెక్ పోస్టులు ఉన్నాయని, జాతీయ రహదారులపై రవాణాకు ఇబ్బంది లేకుండా చెక్ పోస్టులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కూడా అన్ని రాష్ట్రాలకు సూచించిందన్నారు. చెక్ పోస్టులు సిబ్బంది కాకుండా ఇకపై వాహన్, అడ్వాన్డ్ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ కొనసాగుతుందన్నారు. కోర్ తెలంగాణ అర్బన్ సిటీ ఏరియాతో పాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్స్ లో మైక్రో బ్రూవరీస్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మైక్రో బ్రూవరీస్ చట్టానికి పలు సవరణలు చేస్తూ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్ ఐఏఎస్**





**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 28, (తెలంగాణ దిశ)** :సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని 24 గంటలు ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్ ఐఏఎస్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిని సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్ జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తాతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ నార్మల్ డెలివరీస్ ని ప్రోత్సహించాలని సూచించారు. ఓపి సేవలు పెంచాలని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్, ఎక్స్ రే సేవలు అందించాలన్నారు. ఈడిడి కేసులను ఫాలోఅప్ చేయాలన్నారు. ఫీవర్ క్యాంప్స్ పెంచాలని ఆదేశించారు. డెంగ్యు కేసులు నివారించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. చిన్న పిల్లలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పిడియాట్రిక్ వార్డు (శిశు వైద్య విభాగం), ఔట్ పేషెంట్ వార్డు తదితర విభాగాలను పరిశీలించారు. దివ్యాంగులకు అందుతున్న చికిత్సను సమీక్షించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్లను పరిశీలించి ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్ర చికిత్సల (ఆపరేషన్ల) సంఖ్యపై వైద్యుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఫార్మసీలో ఉన్న మందుల నిల్వలు, వాటి సరఫరా, ఈ–ఔషధి పోర్టల్ పనితీరు గురించి సమీక్షించారు. అలాగే ఎబిహెచ్ఎ కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి (టీబీ) రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై కూడా వివరంగా విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఉమాగౌరీ, సంబంధిత మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలి

**- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**





**మేడ్చల్ కలెక్టర్, జూలై 28, (తెలంగాణ దిశ)** :ప్రజలు స్వచ్ఛతపై దృష్టి సారించాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సోమవారం కూకట్ పల్లి మండలం మూసాపేట్ లోని యూపీహెచ్ఎస్ సెంటర్ ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఉమా గౌరీతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోజుకు ఎంత మంది ఓపి పేషెంట్లు వస్తారని వారి నమోదు ఏ విధంగా రిజిస్టర్ చేస్తున్నారని పరిశీలించారు. ఎఎన్ సి, బిపి, షుగర్ పరీక్షలు పేషెంట్లు రెగ్యులర్ గా వస్తున్నారా అని, సీజనల్ వ్యాధులపై ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారా అని, డెంగ్యూ పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. పేషంట్ల ఓపి నమోదు రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పేషంట్లు వస్తున్నారని అడిగారు. సరిపడా మెడిసిన్ అందుబాటులో ఉన్నాయా అని, మందులను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని కలెక్టరు సూచించారు. టిబి, లెప్రసి పేషంట్లు ఎంత మంది ఉన్నారని, ఎన్ సిడి కేసులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్ ను పరిశీలించి రోజుకు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టరు అడిగారు. యూపీహెచ్ఎస్ బోర్డు పేరు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా పెట్టాలని కలెక్టరు మెడికల్ ఆఫీసర్ కు సూచించారు.

# జై జవాన్ కాలనీ షట్టర్లకు టాక్స్ అసెస్ మెంట్ చేసిన అధికారిపై చర్యలు తీసుకున్నారా...!

**- ఆర్టీఐ చట్టం ప్రకారం వివరాలు ఇవ్వండి**

**- సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ గగన్ కుమార్**







**కాప్రా, జూలై 28 (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ ప్రభుత్వ షాపింగ్ కాంప్లెక్స్ లోనే పది షట్టర్లకు అసెస్ మెంట్ చేసిన అధికారిపై చర్యలు తీసుకున్నారా లేదా అనే అంశంపై సమాచార హక్కు చట్టం కింద వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్తాడూరి గగన్ కుమార్ సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సమర్పించిన ఆర్టీఐ చట్టం ప్రకారం సమాచారం ఇవ్వాలని కోరారు. ఇదే విషయమై జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ప్రజావాణిలోని ఆర్టీఐ చట్టం ప్రకారం సమాచారం ఇవ్వాలని కోరినప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. జూలై 7వ తేదీ కాప్రా సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఈ మేరకు కోరినట్లు ఆయన తెలిపారు. డిప్యూటీ కమిషనర్ కు జిహెచ్ఎంసి ఎస్టేట్ అధికారి నుంచి జూన్ 20వ తేదీన వచ్చిన లేఖపై స్పందిస్తూ సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం ఇవ్వాలని కోరినప్పటికీ స్పందించడం లేదని ఫిర్యాదుల పేర్కొన్నారు. మీ ద్వారా ఇప్పించాలని కోరారు. అదే విధంగా సమాచార హక్కు చట్టం–2005 ద్వారా జిహెచ్ఎంసి పిఐఓ కమిషనర్, అక్టోబర్ 14వ తేదీన ఏపీఐఓ కమిషనర్, జనవరి 16వ తేదీన రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ లను సమాచారం కోసం కోరినట్లు తెలిపారు. సదరు సమాచారాన్ని ఇప్పించాలని ఆయన కోరారు.

# భర్తను చంపేందుకు భార్య స్కెచ్

**- చనిపోయాడని వదిలేసిన దుండగులు**

**- బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో జీరో ఎఫ్ఐఆర్..., కేసు నమోదు**



**కుత్బుల్లాపూర్, జూలై 28, (తెలంగాణ దిశ)** :కుటుంబంలో చెలరేగిన కలహాలు భర్తను చంపించాలనే వరకు దారి తీసేయ్. అదృష్టవశాత్తు ఆ భర్త బతికి పోయాడు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం వనపర్తి జిల్లా పెద్దగూడెం తండకు చెందిన ఎన్. రాందాస్ జ్యోతి అనే మహిళతో 2009లో వివాహం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా కుటుంబంలో అపార్థాల కారణంగా విడివిడిగా జీవిస్తున్నారు. ఎన్. రాందాస్ భార్య ప్రగతినగర్ లో విడిగా నివసిస్తుంది. ఒక నెల క్రితం కుల పెద్దలు పంచాయతీ నిర్వహించి వారిద్దరి మధ్య గొడవలు సద్దు మనిగేటట్లు చేశారు. దీంతో ఇరువురు ప్రగతినగర్ సమీపంలోని రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 26 న రాత్రి 11.45 గంటలకు జ్యోతి వారి పొరిగింటి వాడైనా నాయుడుకు ఫోన్ చేసి తన భర్తతో మాట్లాడి తాను రొట్టెలు అమ్ముకునే స్థలానికి రావాలని చెప్పింది. భర్త వద్ద సెల్ ఫోన్ లేని కారణంగా పక్కింటి వారిని ఆమె సంప్రదించింది. దీంతో రాందాస్ నాయక్ తన భార్య రొట్టెలు అమ్మే దగ్గరికి వెళ్ళాడు. భర్త ఆమె వద్దకు రాగానే జ్యోతికి సన్నిహితుడైన గోపిని తోడుగా ఇచ్చి బీర్లు తీసుకు రమ్మంటూ పంపింది. దీంతో వారిద్దరూ బాచుపల్లి ప్రధాన రోడ్ లోని సాయి నగర్ కమాన్ వద్దనున్న వైన్ షాప్ కు వెళ్లారు. అక్కడి నుండి గోపి రామదాసును తీసుకొని సమీపంలోని ఇందిరమ్మ కాలనీ ఖాళీ స్థలానికి తీసుకెళ్లాడు. అప్పటికే అక్కడ ఇద్దరు వ్యక్తులు వీరి కోసమే ఎదురు చూస్తూ ఉన్నారు. రామదాసు కు బలవంతంగా బీర్లు తాగించి ముగ్గురు వ్యక్తులు అతనిపై దాడికి పాల్పడ్డారు. దాడిలో రాళ్లు, బీరు బాటిల్లతో రాందాస్ ను తీవ్రంగా గాయ పరచడంతో అతను స్పృహ తప్పి పడిపోయాడు. దాడిలో రాందాస్ చనిపోయాడని భావించిన ముగ్గురు దుండగులు అక్కడి నుండి పారిపోయారు. దాడిలో రాందాస్ కు తల, కళ్ళు, దవడ, ఛాతి, నడుము భాగాలలో తీవ్రమైన గాయాలు అయి తీవ్ర రక్తస్రావం జరిగింది. దాడిలో గాయపడిన రాందాస్ ఒక గంట తర్వాత స్పృహలోకి వచ్చి సాయి నగర్ లోని శివాజీ నగర్ లో ఉండే తన సోదరుడు ఇంటికి వెళ్ళాడు. అనంతరం బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన భార్య ఆమె సన్నిహితులపై ఫిర్యాదు చేశాడు. ప్రాథమిక విచారణ అనంతరం బాచుపల్లి పోలీసులు రామ్ దాస్ పై జరిగిన దాడి ప్రదేశం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తున్నందున కేసును దుండిగలకు బదిలీ చేశారు.

# లబ్ధిదారులకు రూ. 5 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్**



**కుత్బుల్లాపూర్, జూలై 28, (తెలంగాణ దిశ)** :అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం షాపూర్ నగర్ లో రూ. ఐదు లక్షల విలువ చేసే చెక్కులనుమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జి. నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ, జాలిం పవన్, యండి బషీరుద్దీన్, నక్క సురేష్ బాబు, కరల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి, టేకులపల్లి అశోక్ గౌడ్ లు సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజా పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికైనా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉ ందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్ధిదారుని చిరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# హిందూ వైకుంఠ ధామానికి 3.20 ఎకరాల స్థలం కేటాయించాలి



**కుత్బుల్లాపూర్, జూలై 28, (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హిందూ వైకుంఠ థామానికి 3.20 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆకుల సతీష్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి సమర్పించడం వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017, 2020 కలెక్టర్, ఆర్డీఓ ఉత్తర్వుల ప్రకారం నిజాంపేట్ లో వైకుంఠధామానికి 3.20 ఎకరాలు కేటాయించవలసి ఉండగా కేవలం 1.20 ఎకరాలు మాత్రమే కేటాయిస్తామని రెవెన్యూ అధికారులు చెప్పడం సరైనది కాదని అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3 లక్షల హిందువుల జనాభా ఉండగా వారికి ఎకరం 20 గుంటలు స్థలం మాత్రమే ఇస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉ ందన్నారు. నిజాంపేట్, ప్రగతి నగర్, బాచుపల్లి గ్రామాలకు ఉమ్మడిగా 10 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2017లో అప్పటి కలెక్టర్ ఎంవి. రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు. పది ఎకరాల స్థలం ప్రతిపాదనలో ఉండగా నేటికీ ఎకరం స్థలం కూడా హిందూ వైకుంఠ కామానికి కేటాయించక పోవడం దారుణం అన్నారు. అలాగే బాచుపల్లిలోని విఎన్ఆర్ విద్యాసంస్థలో ప్రభుత్వ భూమి యుఎల్ సి దాదాపు 11 ఎకరాలు విఎన్ఆర్ విద్యాసంస్థలు ఉందని, దానిని రెవెన్యూ అధికారులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలి



**కుత్బుల్లాపూర్, జూలై 28, (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ సాబేర్ అలీకి సోమవారం సమర్పించిన వినతి పత్రంలో కోరారు. కార్మికులకు సరైన వేతనాలు లేవని, ఇచ్చే వేతనాలు కూడా సమయానికి ఇవ్వడం లేదని దీని వల్ల కార్మికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన కమిషనర్ దృష్టికి తెచ్చారు. బ్యాంకులకు మున్సిపల్ అధికారులకు మధ్య సమన్వయం లేని కారణంగా కార్మికులకు సరైన సమయంలో వేతనాలు అందడం లేదని ఆయన తెలిపారు. శానిటేషన్ లో పని చేసే కార్మికులకు సబ్బులు, నూనె డబ్బాలు, గ్లౌజులు, రైన్ కోట్లు ఇతర అవసరమైన కిట్లను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమా మహేష్, నిజాంపేట్ ఏఐటియుసి అధ్యక్షుడు ఆశి, సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. స్వామి, వి శ్రీనివాస్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీ పాస్టర్స్, క్రిస్టియన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం




**కుత్బుల్లాపూర్, జూలై 28, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 127 డివిజన్ రంగారెడ్డి నగర్ గిరినగర్ కాలనీ బాప్టిస్ట్ చర్చిలో డివిజన్ క్రిస్టియన్స్ మైనార్టీ పాస్టర్లు క్రిస్టియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కో ఆర్డినేటర్ కల్లోజి రవికుమార్, క్రిస్టియన్ మైనార్టీ నియోజకవర్గ పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ గోడి శేఖర్, ట్రెజర్ పాస్టర్ దయానిధి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులందరి ఆశీర్వాదం అందజేశారు. అనంతరం కల్లోజి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన అధ్యక్షులు కొత్తపల్లి ఎస్. జయకుమార్, ప్రధాన కార్యదర్శి రెవ డి. జాకోబ్, ఉపాధ్యక్షులు, పాస్టర్ పి. డేవిడ్, ఉప కార్యవర్గ సభ్యులు జి,శ్రావణ్, ట్రెజరర్ ఆర్ జఫనియా, ఉప ట్రెజరర్ఆడారపు రవికుమార్, కార్యవర్గ సభ్యులు డిఎస్. రత్నం, ఎస్. సావరీ, ఎన్. ప్రసాద్ రావు, సభ్యులు రాజు, అలెగ్జాండర్, కిరణ్ కుమార్, అధ్యక్షులు కె. శంకరావు,(జయకుమార్), ఉపాధ్యక్షులు పి. డేవిడ్ రాజు, కార్యదర్శి డి. జాకోబ్,వైస్ సెక్రటరీ శ్రావం, కోశాధికారి ఆర్. జపాన్, వైస్ ట్రెజరర్ అదరాపు రవి, మాజీ సభ్యులు డి. యేసు రత్నం, ఎస్. స్వరీ, ఎన్. ప్రాష్డు, రాజు, అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారం!

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా చేయడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా...అనుమానాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోడీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించవమో లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడమో జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు. కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోడీ అడ్డుపడ్డాడు. ఆతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోడీ వ్యూహం ఉండేవుంటుంది. పార్లమెంటు ప్రారంభంకావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయ న్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖఢ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది. ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదల య్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు- లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధానమంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది. అయితే ధన్‌ఖడ్ మోడీకి ఇష్టమైన వ్యక్తిగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..అంతే అనూహ్యంగా రాజీనామా చేసి వెళ్లిపోవడమనే చర్చ మాత్రం అనుమానాలను రేకెత్తిస్తూనే ఉంటుంది.

# ప్రతి ఒక్కరిపై 11 లక్షల అప్పు..!

ప్రపంచంలో ఎంత అప్పు ఉందో తెలుసా..? అది ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ పంచితే దాదాపు రూ.11 లక్షల ఉంటుంది. ఒక నివేదిక ప్రకారం, ప్రపంచం మొత్తం అప్పు 102 ట్రిలియన్ డాలర్లు అంటే రూ. 8,67,53,95,80,00,00,001. ప్రపంచ జనాభా 8.2 బిలియన్లు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా అత్యధిక రుణాన్ని కలిగి ఉంది. కాగా, చైనా, జపాన్, యూరోపియన్ దేశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఈ జాబితాలో భారత్ 7వ స్థానంలో ఉంది. దీని మీద 3 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉంది. ఇది మొత్తం ఉఆఖ కంటే తక్కువగా ఉండవచ్చు. కానీ భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌కి ఈ రుణం కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రపంచం, దేశాల రుణాలకు సంబంధించి ఈ నివేదికలోఎలాంటి గణాంకాలు ఉన్నాయో చూద్దాం. భారతదేశం గత దశాబ్దకాలంలో అనేక ఆర్థిక సంస్కరణలు, సామాజిక పథకాలు, రాజకీయ మార్పులను చవిచూసింది. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశ ఆర్థికవృద్ధి, ఉపాధి కల్పన, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై ఎన్నో వాగ్దానాలు చేసింది. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికలు, సామాజిక వాస్తవాలు సామాన్య పౌరుడి జీవితంలో పెరిగిన అప్పుల భారాన్ని, ఆర్థిక సంక్షోభాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నా యి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఇటీవల విడుదల చేసిన ఫైనాన్షియల్ స్టెబిలిటీ రిపోర్ట్-2025 ప్రకారం, దేశంలోని ప్రతి పౌరుడిపై సగటున రూ. 4.8 లక్షల అప్పు ఉంది. ఇది గత రెండేళ్లలో రూ. 90,000 మేర పెరిగింది. ఈ గణాంకాలు సామాన్య డి జీవన పరిస్థితులు ఎంత దిగజారాయో చాటుతున్నాయి.ఆర్‌బిఐ నివేదిక ప్రకారం, 2023 మార్చిలో ఒక్కో పౌరుడిపై అప్పు రూ. 3.9లక్షలుగా ఉండగా, 2025 మార్చి నాటికి ఇదిరూ.4.8 లక్షలకు చేరింది. ఈ రూ. 90,000 పెరుగుదల సామాన్యుడి ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది. దేశ జిడిపిలో అప్పుల వాటా 41.9 శాతంగా ఉంది. ఇందులో గృహ రుణాలు 29 శాతం. క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, మొబైల్ ఇఎంఐలు 54.9 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మరో ఆందోళనకర అంశం ఏమిటంటే, లోన్- టు-వాల్యూ (ఎల్‌టివి) రేషియో 70 శాతానికి పైగా ఉండటం. ఇది రుణాల రికవరీని కష్టతరం చేస్తుంది. అంతేకాక, 25 శాతం రిటైల్ రుణాలు సురక్షితం కానివిగా గుర్తించారు. ఇది ఆర్థిక వ్యవస్థలో అస్థిరతను సూచిస్తుంది.ఫోర్బ్ నివేదిక ప్రకారం, దేశంలో సగటు తలసరి ఆదాయం రూ. 2.16 లక్షలు మాత్రమే. అంటే, సామాన్యుడి అప్పు అతని ఆదాయం కంటే రెండింతలకు పైగా ఉంది. ఈ అసమతుల్యత సామాన్య పౌరుడు తన రోజువారీ జీవన అవసరాల కోసం అప్పులపై ఆధారపడుతున్నాడని స్పష్టం చేస్తుంది. ఆర్‌బిఐ గణాంకాలు చెప్పేది ఏమిటంటే 55% అప్పులు, ఆస్తుల సృష్టికి కాకుండా, కేవలం జీవన ఖర్చుల కోసమే తీసుకోబడుతున్నాయి. క్రెడిట్ కార్డుల వాడకం, వ్యక్తిగత రుణాలు, ఇఎంఐలు ఈ ధోరణికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. సామాన్యుడు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటిది, నిత్యావసర వస్తువుల ధరలు గత 11 ఏళ్లలో దాదాపు 300 శాతం పెరిగాయి. ఆహారం, ఇంధనం, గృహ ఖర్చులు, విద్య, వైద్యం వంటి అంశాలు సామాన్యుడికి భారంగా మారాయి.రెండవది, ద్రవ్యోల్బణం పెరిగినా, వేతనాలు దానికి అనుగుణంగా పెరగలేదు. చాలీచాలని జీతాలతో కుటుంబ ఖర్చులను భరించలేక, ప్రజలు అప్పులపై ఆధారపడుతున్నారు. మూడవది, నైపుణ్యానికి తగిన ఉపాధి అవకాశాలు తగ్గాయి. యువతలో నిరుద్యోగం రేటు గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది, ఇది ఆర్థిక అస్థిరతకు దారితీస్తోంది. ఈ పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని పథకాలు- ఉదాహరణకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై), ఆయుష్మాన్ భారత్- పేదలకు సహాయం చేసే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. అయితే, ఈ పథకాలు అమలులో లోపాలు, అవగాహన లేమి లేదా అర్హత సమస్యల వల్ల సామాన్యుడికి పూర్తి ప్రయోజనం చేకూరడం లేదుపిఎంఎవై కింద గృహ రుణాలపై సబ్సిడీలు అందుతున్నప్పటికీ అర్హత నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియలు సంక్లిష్టంగా ఉండటం వల్ల చాలా మంది ఈ ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ వంటి విమర్శకులు, మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో విఫలమైందని ఆరోపిస్తున్నారు. అచ్చేదిన్ నినాదంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, వాస్తవానికి ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టిందని వాదిస్తున్నారు. ఒక వైపు సామాన్యులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే, ప్రభుత్వానికి సన్నిహిత వ్యాపార వేత్తలు మాత్రం అపార సంపదను సృష్టించుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఉదాహరణకు, ఉదాహరణకు, ఐటి హార్డ్‌వేర్, బయో టెక్నాలజీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ ఈ ప్రయోజనాలు ప్రధానంగా కార్పొరేట్ రంగానికే చేకూరుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంక్షోభాన్ని తగ్గించడానికి, ప్రభుత్వం కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. మొదట ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి.నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించడం అత్యవసరం. రెండవది, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి. మూడవది, రుణాల విషయంలో పారదర్శకత, సురక్షిత రుణవిధానాలను అమలు చేయాలి. అంతేకాక సామాన్యులకు విద్య, వైద్యం, గృహసౌకర్యాలు అందించే పథకాలు సులభతరం చేయాలి. తద్వారా వారు అప్పులపై ఆధారపడకుండా ఉండగలరు. మోడీ పాలనలో దేశం కొన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పటికీ, సామాన్యుడి జీవనపరిస్థితులు మాత్రం ఆశాజనకంగా లేవు. పెరిగిన అప్పుల భారం, ద్రవ్యోల్బణం, ఉపాధి అవకాశాల కొరత వంటివి పేద, మధ్యతరగతి ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక స్థిరత్వం, సామాజిక సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే సామాన్యుడి జీవితం మరింత కష్టాల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. భారతదేశం మొత్తం ఉఆఖ 3.7 ట్రిలియన్ డాలర్లు. అటువంటి పరిస్థితిలో భారతదేశం అప్పు మొత్తం జీడీపీ కంటే తక్కువగా ఉంది. కానీ భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు అప్పుల పరిమాణం చాలా ప్రమాదకరమైనది. ప్రపంచ రుణంలో వాటా గురించి మాట్లాడినట్లయితే, అది 3.2 శాతం. ప్రపంచంలో చాలా తక్కువ రుణాలు ఉన్న దేశాలు ఉన్నాయి. ఇరాక్, చిలీ, చెక్ రిపబ్లిక్, వియత్నాం, హంగరీ, జంఇ. బంగ్లాదేశ్, ఉక్రెయిన్, తైవాన్, రొమేనియా, నార్వే, స్వీడన్, కొలంబియా, ఐర్లాండ్ మరియు ఫిన్లాండ్. అదే సమయంలో ప్రపంచ రుణంలో పాకిస్తాన్ మొత్తం అప్పుల వాటా 0.3 శాతంగా కనిపించింది.ఎఓఈ నివేదిక ప్రకారం.. 2024 నాటికి ప్రపంచం పెరుగుతున్న అప్పులు పెద్ద సమస్యగా మారాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనాల అప్పులు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. మనం ప్రపంచ రుణం గురించి మాట్లాడినట్లయితే, అది 102 ట్రిలియన్ డాలర్లు అంటే రూ. 8,67,53,95,80,00,00,001. కాగా గ్లోబల్ జిడిపి 110 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. అంటే ప్రపంచ స్థూల జాతీయోత్పత్తి కంటే ప్రపంచ రుణం తక్కువగా ఉన్నప్పటికీ, ఈ రుణం మొత్తం జిడిపిలో 93 శాతానికి చేరుకుంది. చాలా దేశాలు తమ మొత్తం జిడిపి కంటే ఎక్కువ రుణాలు తీసుకున్నాయి. అంతేకాకుండా, కొన్ని పెద్ద దేశాలు కూడా డిఫాల్ట్ అంచుకు చేరుకున్నాయి.



# ఈటెల వర్సెస్ బండి

## లైట్ తీసుకున్న అధిష్టానం

**హైదరాబాద్, తెలంగాణ దిశ :**తెలంగాణ బీజేపీ లో ఇద్దరు నేతల మధ్య పోరు పార్టీలో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. కానీ ఈ విషయంలో ఇప్పటికీ పార్టీలో పెద్దలు మాత్రం మౌనం వహిస్తున్నారు. అందుకు కారణాలు ఏమీ ఉంటాయోనని రాజకీయ విశ్లేషకులు తర్జన భర్జన పడుతున్నారు.భారతీయ జనతా పార్టీ కి ఒక స్పష్టమైన వ్యూహం ఉంటుంది. బలమైన అధిష్టానం, కోర్ కమిటీ ఆ పార్టీని ముందుకు నడిపిస్తుంది. అధిష్టానం ఏ విధమైన నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉండే కట్టప్పలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ అధిష్టానానికి తలొగ్గి నడిచే వారికి, వారి సూచనలు పాటిస్తూ, వారు అనుసరించే వ్యూహంలో భాగంగా తీసుకునే కఠినమైన నిర్ణయాలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అలాంటి వారికి ఏ సందర్భంలో ఏ అవకాశం, పదవి ఇవ్వాలని నిర్ణయాలు ఉంటాయి. అవి అర్థం చేసుకొని పార్టీలో నిలదొక్కుకుని నడిచే వారికి మాత్రం సమయం, సందర్భం బట్టి అవకాశం కల్పిస్తారు. వాటిని చక్కగా ఉపయోగించుకునే వారు ఆ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదుగుతారనేది నిర్వివాదాంశం.ఒక సామాన్య కార్యకర్త ఏబీవీపీలో పనిచేసి కరీంనగర్ కార్పొరేటర్ గా ఉన్న బండి సంజయ్ కుమార్ ను అధిష్టానం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వడం, పరాజయం పాలైన ఆయనకు వెంటనే ఎంపీ గా మరో అవకాశం కల్పించి గెలిపించుకున్నారు. 2023 ఎన్నికలకు ముందు రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించిన అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించలేదు. కనీసం ఆ నిర్ణయంపై పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదు. అదే ఆయన్ను ఆ ఎన్నికలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడినా, రెండోసారి ఎంపీ గా పోటీ చేసి గెలిచిన తరువాత కేంద్ర మంత్రిగా నియమించింది. పార్టీ ఒక కార్యకర్తను నాయకునిగా ఎలా తీర్చిదిద్దుతుందో బండి రాజకీయ ప్రస్తానం చూస్తే అవగతమౌతుంది.ఏడుసార్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా హుజులారాబాద్ నుంచి ఎన్నికైన ఈటల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు కుడిభుజంగా నడిచి పార్టీని ఆదుకున్న నాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. 2014 లో మొదటిసారి రాష్ట్ర కేబినెట్ లో నెంబర్ 2 స్థానంలో ఉన్న ఆయన్ను రెండోసారి ఎన్నికల అనంతరం పొమ్మనలేక పొగపెట్టారు. ముక్కుసూటిగా వ్యవహరించే ఈటల పార్టీలో జరిగే పరిణామాలపై స్పష్టంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం ఒక వర్గానికి కంటగింపయ్యారు. కేటీఆర్ ను సీఎం చేయాలనే విషయంలో ఈటల ఒక టీవీ చానెల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టేశాడు. అదే ఆయనను పార్టీ నుంచి పంపించేందుకు కారణమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కానీ పార్టీ నుంచి బయటికొచ్చిన ఆయన కాంగ్రెస్ లో చేరుతాడని ఊహించారు. కమ్యూనిస్టు భావజాలం గల ఈటల బీజేపీ లో చేరడం, ఆ పార్టీలో ఆశ్చర్యానికి గురిచేశాయి. తదుపరి జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించి తన సత్తా చాటుకున్నాడు. ఆ సమయంలో తన వెంట నడిచే అనుచరగణం పూర్తిగా బీజేపీలో చేరడంతో హుజురాబాద్ పరిధిలోని మండలాల్లో బీజేపీకి బలమైన నాయకత్వంతో ముందుకు నడిచింది. కానీ అక్కడ ఇదివరకే పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు, ఈటల తో చేరిన నాయకులకు మధ్య మాత్రం సయోధ్య కొరవడింది. దాని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యక్షంగా పడింది. రెండు ప్రాంతాల్లో పోటీ చేసి ఓడిన ఈటల తన ఓటమికి కారణాలను తెలుసుకునే సమయంలోనే మల్కాజ్ గిరి ఎన్నికలలో ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. కానీ తన రాజకీయ ప్రస్థానానికి వేదికగా నిలిచిన హుజురాబాద్ లో అనుచరులు ఎదుర్కొంటున్న సమస్యలు వారు నేరుగా వచ్చి తెలిపేవరకు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. పార్టీ వ్యవహారాల్లో తలమునకలై ఉన్న సమయంలో సొంత నియోజకవర్గంలో విపరీత పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ముందున్న ఈటల ను కాదని రాంచందర్ రావు ను ఎంపిక చేయడం వెనుక కథ ఏదైనా కుట్ర కోణం దాగుందని భావించారు. ఒకవైపు సొంత నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా ఒక ప్రచారం జరగడం, మరోవైపు తాను అనుకున్న స్థాయిలో పార్టీ గుర్తించినట్లు ఈటల భావించడంతోనే పరోక్షంగా ఒక నాయకుడిని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఆ మాటలు కేంద్ర మంత్రి బండిని ఉద్దేశించి అన్నారని జరిగిన ప్రచారంతో, ఈ విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని బండి తన అనుచర గణానికి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో ఈటల ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేయడంపై కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వ్యవహారాలను బహిరంగంగా ప్రస్తావించడం బీజేపీ సీరియస్ గా తీసుకుంటుంది. పార్టీలో ఎన్ని వర్గాలున్నా, బయటికి మాత్రం అందరూ సమష్టి గా ముందుకు వెళ్లాలని, ఏ మనస్పర్థలు ఉన్నా అంతర్గతంగా చర్చించుకొని పరిష్కరించుకోవాలని పార్టీ సూచిస్తుంది. అయితే వీరిద్దరి ఎపిసోడ్ ను పార్టీ ఏవిధంగా చూస్తుందో, వారు నిర్ణయం తరువాతే తెలుస్తోంది.

# బాచుపల్లి ఈద్గా స్థలానికి భూమి పూజ



**కుత్బుల్లాపూర్, జూలై 28, (తెలంగాణ దిశ) :**నిజాంపేట్ బాచుపల్లిలో సోమవారం మైనార్టీల ఈద్గా స్థలానికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల, మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

ఈద్గా దాత, మాజీ వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, కాసాని వీరేష్, కాసాని సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్

అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోలన్ జీవన్ రెడ్డి, కొలను బాల్ రెడ్డి, మండల మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ ఖాన్,

ఎన్ఎంసి మైనార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ షకీల్, సయ్యద్ ఫరూక్, షకీల్, సలీం, అక్బర్, మహమ్మద్ కాజా, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం మైనార్టీ సోదరులు కోలన్ హన్మంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.



# థ్రాంబెక్టమీతో.. స్ట్రోక్‌కు చెక్

పక్షవాతం (స్ట్రోక్) చికిత్సను 2014వ సంవత్సరం కొత్తపుంతలు తొక్కించింది. ఆ ఏడాది అధునాతనమైన చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అదే.. థ్రాంబెక్టమీ. జనరల్ అనెస్తీషియా అవసరం లేని సర్జరీ ఇది. కేవలం లోకల్ అనెస్తీషియాతో స్ట్రోక్ వచ్చిన 24 గంటల్లోగా థ్రాంబెక్టమీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. పక్షవాతంతో పోలిస్తే గుండెపోటు నుంచి బయటపడటం చాలా సులువు. గుండె ఎక్కడ ఉంటుందో గుండెపోటు లక్షణాలు కూడా అక్కడే ఉంటాయి. కానీ మెదడులో సమస్య వల్ల తలెత్తే పక్షవాతం లక్షణాలు ఏ కాళ్లూ చేతుల్లోనో కనిపిస్తాయి. అందుకే దీన్ని తొందరగా గుర్తించలేకపోతారు. అంతేకాదు.. గుండెపోటుకు ఒక్క ఈసీజీ చూసి చికిత్సకు సిద్ధం కావొచ్చు. పక్షవాతానికి మాత్రం సీటీ ఆంజియోగ్రామ్, సీటీ స్కాన్ లేదా ఎంఆర్ఐ ఆంజియోగ్రామ్, ఎంఆర్ఐ స్కాన్లు చేస్తారు. వీటిద్వారా వచ్చింది ఏ రకమైన పక్షవాతమో తెలియడం మాత్రమే కాకుండా, నాడీ కణజాలం ఎంతమేరకు ప్రభావితం అయ్యిందనే విషయం కూడా నిర్ధారణ అవుతుంది. ఇలా వైద్యులు సమస్యను పూర్తిగా గుర్తించి, తగిన చికిత్స చేస్తారు.

శరీరంలో కణాలన్నీ ఆరోగ్యంగా ఉండాలంటే కణ కణానికీ నిరంతరం రక్తం సరఫరా కావాలి. మెదడులోని కణాలు కూడా అంతే. ఏ కారణం చేతనైనా మెదడుకు తగినంత రక్తం అందకపోతే ఆయా కణాలు దెబ్బతిని చనిపోతాయి. ఇలా రక్తం అందకపోవడానికి ప్రధానంగా రెండు రకాల కారణాలున్నాయి. మొదటిది ఇస్కిమిక్ స్ట్రోక్. అంటే%ఔ% మెదడుకు మొత్తం నాలుగు రక్తనాళాలు వెళ్తాయి. ఇందులో రెండు రక్తనాళాలు మెదడు ఎడమవైపుకి, రెండు కుడివైపుకి వెళ్తాయి. వీటిలో ఎక్కడైనా రక్తం గడ్డకడితే అది రక్త ప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. దాంతో మెదడుకు రక్తసరఫరా సరిగా జరగక పక్షవాతం వస్తుంది. దాదాపు 80 శాతం స్ట్రోక్ కేసులకు ఇదే కారణం. ఇక రెండో రకం హెమరేజిక్ స్ట్రోక్. ఈ రకం దానిలో రక్తనాళాల్లో ఏదైనా చిట్లిపోయి, రక్తం బయటికి రావడంతో మెదడులో కణాలు దెబ్బతింటాయి. ఇలాంటప్పుడు వచ్చే పక్షవాతం ఇది. దాదాపు 20 శాతం పక్షవాతం కేసులకు కారణం హెమరేజిక్ స్ట్రోక్.

**ఎందుకు వస్తుంది?:** పక్షవాతం రావడానికి ప్రధాన కారణం అధిక రక్తపోటు. మధుమేహం కూడా కారణమవుతుంది. బీపీ, మధుమేహం ఇంతకుముందైతే అరవయ్యేండ్ల వయసులో కనిపించేవి. కానీ ఇప్పుడు ముప్పైల్లోనే దాపురిస్తున్నాయి. అందుకే ఈ వయసు వాళ్లలో కూడా పక్షవాతం కనిపిస్తున్నది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకుండా జంక్‌ఫుడ్‌కు తినడం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్‌కు ఇప్పటి యువత అలవాటు పడుతున్నది. ఇవన్నీ కూడా పక్షవాతానికి కారణమయ్యేవే. మరో ముఖ్య కారణం అధిక ఒత్తిడి. కార్పొరేట్ ఉద్యోగాలు పెరిగిన తర్వాత చిన్న వయసులోనే అధిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దాంతో నలభై ఏండ్లు దాటకుండానే పక్షవాతానికి గురవుతున్నారు. ఇలాంటి జీవనశైలి కారణాలతోపాటు జన్యుపరమైన అంశాలు కూడా పక్షవాతం రావడానికి దోహదపడతాయి.

పక్షవాతానికి మరో కారణం డైసెక్షన్. దీనిలో రక్తనాళంలోని రెండు పొరలు విచ్చుకుంటాయి. సాధారణంగా రక్తనాళంలో 3 పొరలు ఉంటాయి. వీటిలో మొదటి రెండు పొరలు తెరుచుకుని అందులోకి రక్తం వెళ్తుంది. దానివల్ల పక్షవాతం వస్తుంది. ఎక్కువగా మసాజ్ చేయించుకోవడం, లాంగ్ డ్రైవ్ చేయడం, డ్రైవ్ చేస్తూ మెడ వెనక్కి తిప్పడం వల్ల రక్తనాళాలు మెలితిరిగిపోయి ఇలాంటి సమస్య రావొచ్చు. చిన్నారుల్లో గుండెజబ్బుల వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువ. ఆ తర్వాత సికిల్‌సెల్ ఎనీమియా, మోయా-మోయా అనే వ్యాధి (దీనిలో రక్తనాళాలు సన్నగా అవుతాయి) లాంటివి చిన్నపిల్లల్లో పక్షవాతానికి కారణమవుతాయి.

**ఏం జరుగుతుంది?:** మెదడులో నాడీ కణజాలానికి రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడినప్పుడు ఆ కణాలకు పోషకాలు, ఆక్సిజన్ అందక అక్కడి కణాలు నశిస్తాయి. ఇలాంటప్పుడు ఏ నాడీ కణజాలం మన శరీరంలో ఏ పనిని నిర్వర్తిస్తుందో%ఔ% ఆ కణజాలం దెబ్బతినడం వల్ల ఆయా పనులు చేయలేకపోతాం. ఉదాహరణకు కాలు, చెయ్యి కదలికలను నియంత్రించే నాడీ కణజాలానికి రక్తం అందక అది చచ్చుబడిపోతే ఇక కాలు, చెయ్యి కదిలించలేం. మాటకు సంబంధించిన నాడీ కణజాలం దెబ్బతింటే మాట పడిపోవడం, సరిగ్గా మాట్లాడలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి.

**సమయం.. అత్యంత కీలకం!:** నాడీకణాలు ఒకసారి చచ్చిపోతే ఇక కొత్త నాడీకణాలు ఏర్పడవు. కాబట్టి అవి నశించిపోకుండా చూసుకోవాలి. పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోయిన చోట ఉన్న కొన్ని కణాలు వెంటనే దెబ్బతింటాయి. నిమిష నిమిషానికీ ఇలా దెబ్బతినే కణాల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఒక నిమిషానికి ఏడు వందల కోట్ల (7 బిలియన్ల) న్యూరాన్లు చనిపోతాయి. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు ప్రతీ నిమిషం కీలకమైనదే. బ్లాక్ దగ్గర ఉన్న కణాల చుట్టూ కొంతమేర ఉండే కణజాలాన్ని పెనెంబ్రా అంటారు. దీన్ని రిస్క్‌లో ఉన్న కణజాలంగా పరిగణిస్తారు. ఈ కణజాలం ఎంత ఎక్కువ భాగం డ్యామేజి అయితే అంత ఎక్కువ నష్టం ఉంటుంది. సమయం మించిపోతున్న కొద్దీ ఫలితం వేరుగా ఉంటుంది. రిస్క్ కణజాలం మొత్తం డ్యామేజీ అయ్యిందంటే ఇక ఏ చికిత్సా అందించలేం. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు రోగిని ఎంత తొందరగా హాస్పిటల్‌లో చేరిస్తే అంత మంచిది.

**మొబైల్ స్ట్రోక్ యూనిట్స్:** చాలా దేశాల్లో పక్షవాతానికి త్వరగా చికిత్స అందించడానికి ప్రత్యేకమైన అంబులెన్స్ యూనిట్లు ఉంటాయి. వీటిని మొబైల్ స్ట్రోక్ యూనిట్స్ అంటారు. ఈ అంబులెన్స్‌లోనే సీటీ స్కాన్, డాక్టర్, నర్సు అందరూ ఉంటారు. రోగి దగ్గరికి వెళ్లగానే అదే అంబులెన్సులో సీటీ స్కాన్ చేసి, అక్కడే ఇంజెక్షన్ ఇస్తారు. ఇలాంటి యూనిట్లను హైదరాబాద్‌లో కూడా ప్రారంభించే ఆలోచన ఉంది. అయితే మన దగ్గరి మొబైల్ స్ట్రోక్ యూనిట్లో సీటీ స్కాన్‌ను ఉంచలేం. అందువల్ల రోగిని సీటీ స్కాన్ చేయించుకోమని, ఆ రిపోర్ట్స్ వాట్సాప్‌లో పంపించమని వైద్యులు సూచిస్తారు. ఈలోపు అంబులెన్స్ పేషెంట్ దగ్గరికి చేరుకుంటుంది. అక్కడే వెంటనే ఇంజెక్షన్ చేసి రోగిని హాస్పిటల్‌కు తరలిస్తారు. పైగా రోగి హాస్పిటల్ దాకా వచ్చే సమయం మిగిలిపోతుంది కూడా!

**ఎలా గుర్తించాలి?:** మాటలో తేడా రావడం, నత్తి, సరిగ్గా మాట్లాడలేకపోవడం, విన్నది అర్థం చేసుకోలేకపోవడం, మూతి పక్కకు వెళ్లిపోవడం (ఫేషియల్ పెరాలిసిస్), ఒకవైపు చెయ్యి, కాలు బలహీనం కావడం, ఒక కాలు లేదా ఒక చెయ్యి బలహీనం కావడం, నడిస్తే అడుగులు తడబడటం, మనుషులు ఒక్కరే ఇద్దరుగా కనిపించడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సీటీ స్కాన్ చేయించాలి. పక్షవాతం నిర్ధారణ జరిగితే చికిత్స మొదలుపెట్టాలి.

**చికిత్సతో బాగవుతుందా?:** పక్షవాతానికి ఒకప్పుడు చికిత్స లేదు. కానీ గత 15 20 ఏండ్లుగా మంచి చికిత్స అందుబాటులో ఉన్నది. లక్షణాలు కనిపించిన మొదటి నాలుగున్నర గంటలలోగా హాస్పిటల్‌లో చేరాలి. వెంటనే తగిన చికిత్స తీసుకుంటే శరీరంలో ఎలాంటి అవకరా లు ఏర్పడకుండా ఉంటాయి. రోగిని హాస్పిటల్‌లో చేర్చగానే వైద్యులు సీటీ స్కాన్ చేస్తారు. ఇందులో రక్తనాళం చిట్లి రక్తస్రావం కావడం వల్ల పక్షవాతం వచ్చిందా, లేదా బ్లాక్ వల్ల వచ్చిందా అనేది తెలుస్తుంది. రక్తస్రావం వల్ల కాకుండా బ్లాక్ వల్ల వచ్చిన ఇస్కిమిక్ స్ట్రోక్ అయితే వెంటనే క్లాట్ కరగడానికి ఒక ఇంజెక్షన్ ఇస్తారు. ఇది టిష్యూ ప్లాస్మోజెన్ యాక్టివేటర్ (టిపిఎ)లేదా టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్. ఇలా ఇంజెక్షన్ ఇవ్వడాన్ని థ్రాంబోలైటిక్ థెరపీ అంటారు. ఈ ఇంజెక్షన్ వల్ల రక్త సరఫరాకు ఆటంకంగా ఉన్న గడ్డ కరిగిపోయి రక్తనాళం తెరుచుకుం టుంది. దాంతో రక్త సరఫరా సాఫీగా జరుగుతుంది. ఫలితంగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నాడీ కణాలకు ఆక్సిజన్ అంది, అవి మెరుగుపడ తాయి. ఇంజెక్షన్ ఇచ్చినప్పటికీ రక్తనాళంలో గడ్డ కరగకుండా రక్తనాళం తెరుచుకోకపోతే, మెకానికల్ థ్రాంబెక్టమీ చేస్తారు. అంటే ఎండోవాస్కు లర్ థెరపీ ద్వారా కేథటర్ పంపి, క్లాట్ తీసేస్తారు. ఇది 6 గంటలలోపు చేయాలి. కొందరిలో 24 గంటల లోపు కూడా చేయవచ్చు.

**ఫిజియోథెరపీ అవసరమే:** పక్షవాతం నుంచి కోలుకోవడానికి ఫిజియోథెరపీ అత్యంత ముఖ్యమైన చికిత్స. ఫిజియోథెరపీలో స్ట్రెంథెనింగ్ వ్యాయామాలు చేయిస్తారు. కండరాల్లో స్టిఫ్‌నెస్ పోవడానికి ఇంజెక్షన్లు ఇస్తారు. వాకింగ్ చేయిస్తారు. ఇలాంటి వాటివల్ల పక్షవాతానికి గురైన అవయవాలు తిరిగి శక్తి పుంజుకుంటాయి. వాటి పనితీరు మెరుగుపడుతుంది. థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్లు జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంటే చికిత్స అక్కడికక్కడే వెంటనే ఇవ్వొచ్చు. అలా హైదరాబాద్ వరకూ వచ్చే టైం మిగులుతుంది. రోగి కోలుకునే అవకాశాలు పెరుగుతాయి.

**సర్జరీ ఏంటి?:** సాధారణంగా పక్షవాతం (స్ట్రోక్) వస్తే ప్రతి పదిమందిలో నలుగురికి ఇంజెక్షన్ అవసరమైతే, ఇద్దరికి సర్జరీ అవసరం అవుతుంది. అయితే, సర్జరీ అనగానే ఇదేదో పెద్ద కోతపెట్టి చేసే ఆపరేషన్ అని భయపడనక్కర్లేదు. కాలి రక్తనాళం ద్వారా కేథటర్ గుండా స్టెంట్ రిట్రీవర్ అనే పరికరాన్ని క్లాట్ దగ్గరికి పంపించి, దాన్ని తొలగిస్తారు. దీన్ని థ్రాంబెక్టమీ అంటారు. రోగి తొడ భాగంలో చిన్న కోత పెట్టి ఆప్టిక్ ఫైబర్ కేబుల్‌ను రక్తనాళం గుండా మెదడులో మూసుకుపోయిన రక్తనాళంలోకి పంపిస్తారు. తర్వాత సున్నితమైన గొడుగు లాంటి స్టెంట్ రిట్రీవర్‌ను కేథటర్ గుండా పంపిస్తారు. మెదడు రక్తనాళంలో పూడిక ఉన్న చోట స్టెంట్ రిట్రీవర్ గొడుగు లాగా తెరుచుకుని అక్కడ అడ్డంగా ఉన్న గడ్డను తనలోకి లాగేసుకుంటుంది. అప్పుడు దాన్ని బయటికి లాగేస్తారు. రక్తనాళంలో ఏర్పడ్డ గడ్డ తొలగిపోవడంతో రక్త ప్రసరణ సాఫీగా కొనసాగుతుంది.

**సర్జరీ.. ఎప్పుడు?:** రక్తనాళంలో చిన్న చిన్న గడ్డలు లేదా క్లాట్స్ ఏర్పడినప్పుడు చేతికి ఇంజెక్షన్ ఇస్తే అవి కరిగిపోతాయి. కానీ రక్తనాళంలో ఏర్పడే పెద్ద పెద్ద క్లాట్స్‌ను కరిగించాలంటే ఈ థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్‌తోపాటు సర్జరీ కూడా అవసరం అవుతుంది. పక్షవాతం వచ్చిన నాలుగున్నర గంటల తర్వాత హాస్పిటల్‌కు తీసుకువచ్చినా సర్జరీ తప్పనిసరి. ఇంజెక్షన్ ఇవ్వలేని పరిస్థితులు ఉన్నవాళ్లకు కూడా సర్జరీ అవసరం ఏర్పడుతుంది. అంటే థ్రాంబోలైటిక్ ఏజెంట్స్ లాంటి మందులు తీసుకున్నవాళు ్లు, అంతకు ముందు నెలలోపు సర్జరీ అయినవాళ్లు, ఇటీవలే స్ట్రోక్ వచ్చినవాళ్లకు థ్రాంబోలైటిక్ థెరపీ చేయలేం. ఇలాంటివాళ్లకు థ్రాంబెక్టమీ సర్జరీ చేస్తారు. సాధారణంగా స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటల్లోగా థ్రాంబోలైటిక్ థెరపీ తీసుకోవాలి. ఏ కారణం చేతనైనా హాస్పిటల్‌కు రావడం ఆలస్యం అయినవాళ్లకు ఈ థ్రాంబెక్టమీ మరో దారి చూపి స్తుంది. ఈ సర్జరీని పక్షవాతం వచ్చిన 24 గంటల్లోగా చేయవచ్చు. ఒకసారి చేసిన తర్వాత కూడా ఈ సర్జరీని ఎన్నిసార్లయినా చేయొచ్చు. సర్జరీ తర్వాత పక్షవాత రోగుల్లో 5 నుంచి 20 శాతం మందిలో మెదడులో వాపు రావొచ్చు. వారికి ఓపెన్ సర్జరీ అవసరం పడొచ్చు.

**పక్షవాతంతో ఇక భయం లేదు!:** ఎంత చెట్టుకు అంత గాలి.. ఇది ఒకప్పటి సామెత. ఎన్ని చెడ్డ అలవాట్లుంటే అన్ని రోగాలు.. ఇది ఇప్పటి మాట. మారిన ఆహార పద్ధతులు, చిన్న వయసులోనే దుర్వ్యసనాల బారినపడటం.. వెరసి ఎప్పుడో 60 ఏండ్లు దాటాక వచ్చే జబ్బులు ఇప్పుడు పాతికేండ్లకే వచ్చిపడుతున్నాయి. అలాంటి వ్యాధుల సరసన పోటీ పడుతున్న జబ్బుల్లో పక్షవాతం ఒకటి. చిన్నవయసులోనే పక్షవాతం బారినపడుతున్న వాళ్ల సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు, అంగవికలత్వానికి పక్షవాతం రెండో కారణంగా మారింది. అలాగని పక్షవాతం బారినపడ్డామని కుంగిపోనవసరం లేదు. త్వరగా హాస్పిటల్‌లో చేరితే పక్షవాతం వచ్చినా కూడా ఎప్పట్లా జీవించే వీలుంది. పక్షవాతం లక్షణాలు, చికిత్సల గురించి అవగాహన పెంచుకుని సకాలంలో గుర్తించి, చికిత్స తీసుకోవాలి.

# అరిగిన కీళ్లకు కణాలతో వైద్యం...





**మోకాళ్ల నొప్పులు వృద్ధాప్య సమస్యల్లో ఒకటిగా చెప్పుకొనేవారు. అదంతా ఒకప్పుడు. ఇప్పుడు నలభై ఏళ్లకే మోకాళ్లే కాదు ఇతర కీళ్లలోనూ నొప్పులతో తిప్పలు పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నది. ఈ సమస్యకు సకాలంలో చికిత్స చేయకపోతే శస్త్ర చికిత్స చేయాల్సిందే. ప్రారంభంలోనే పీఆర్‌పీ థెరపీతో కీళ్ల నొప్పులకు చెక్ పెట్టొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ కీళ్ల నొప్పులకు కారణాలు ఏమిటి? నొప్పికి ముందే వాటిని ఎలా గుర్తించాలి? ఆపరేషన్ లేకుండానే పీఆర్‌పీ థెరపీతో ఎలా నివారించవచ్చో నేటి ఊపిరిలో తెలుసుకుందాం.**

కీళ్ల నొప్పులు వయసుతో సంబంధం ఉన్న వ్యాధుల్లో ఒకటిగా వైద్యులు గుర్తించారు. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పులతో కీళ్ల నొప్పులకూ వయోసడలింపు వచ్చేసింది. అరవైకి ఇరవై ఏళ్ల ముందే మోకాళ్ల నొప్పులు బాధిస్తున్నవారు నానాటికీ పెరుగుతున్నారు. మోకీళ్లే కాదు భుజం నొప్పి, వెన్ను నొప్పి, తుంటి నొప్పి%ఔ% ఇలా శరీరంలోని కీళ్ల నొప్పులతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. కీళ్ల నొప్పులకు జీవన శైలి, ఆహారమే కాదు నిర్లక్ష్యమూ ఓ కారణమే.

**మోకాలి నొప్పులు:** కొందరిలో మోకాలి కీలులోని కార్టిలేజ్ అరుగుతుంది. దీని వల్ల కీళ్లలోని ఎముకల మధ్య రాపిడి జరుగుతుంది. అప్పుడు కీలులో నొప్పి కలుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఈ నొప్పి వల్ల రోగి లేవడం, నడవడం కష్టంగా ఉంటుంది. వయసు రీత్యా వచ్చే ఈ సమస్యను ప్రారంభదశలోనే గుర్తించి, పీఆర్‌పీ థెరపీ చేస్తే.. సర్జరీ అవసరమే ఉండదు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే, రోగం ముదిరిన తర్వాత చికిత్స చేయాలంటే శస్త్ర చికిత్స ద్వారా కీలు మార్పిడి చేయడమే పరిష్కారం. **భుజం నొప్పి:** భుజాల్లోని టెండాన్ (ఎముకను అతుక్కుని ఉండే కండరాల అంచు)కు పగుళ్లు రావడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడుతుంది. అంటే ఎముకను అతుక్కునే కండరం చివరి భాగం దెబ్బతిని, ఎర్రగా మారుతుంది. అందువల్ల భుజంలో నొప్పి కలుగుతుంది. చేతిని అటూ, ఇటూ, పైకి, కిందికి కదిలించేటప్పుడు ఇబ్బందిగా ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉంటే చేయి కదిలించడం కష్టం. చేతిని కదల్చలేని 'ఫ్రోజన్ షోల్డర్' అంటారు. ఈ సమస్యను సకాలంలో గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో నివారించవచ్చు. నిర్లక్ష్యం చేస్తే సర్జరీ తప్పదు.

**ఎవ్యాస్క్యులర్ నెక్రోసిస్ ఆఫ్ హిప్:** కరోనా చికిత్సలో స్టెరాయిడ్స్ వినియోగించడం వల్ల ఈ సమస్యతో బాధపడే రోగుల సంఖ్య కోవిడ్ తర్వాత పెరిగింది. స్టెరాయిడ్స్ వాడితే తుంటిలోని కీళ్లలో రక్త ప్రసరణ తగ్గుతుంది. తుంటిలోని ఎముక కుళ్లుతుంది. నొప్పి తీవ్రంగా బాధిస్తుంది. తుంటిని కదిలించలేరు. ఈ సమస్య చిన్న వయసులో వస్తే వారికి పీఆర్‌పీ చికిత్స ఉత్తమమైన పద్ధతి.

**టెన్నిస్ ఎల్బో సమస్య:** మోచేతిలోని ఒక చిన్న ఎముకతో ఐదు కండరాలు అనుసంధానమవుతాయి. ఈ కండరాలను 'కామన్ ఎక్స్‌టెన్షన్ టెండాన్' అంటారు. ఆటలు ఆడినప్పుడు, ఏదైనా దెబ్బ తగిలినప్పుడు ఆ కండరాలు ఎముకతో అనుసంధానమైన చోట పగుళ్లు ఏర్పడతాయి. అందువల్ల తీవ్రమైన నొప్పి కలుగుతుంది. ఆటలు ఆడలేరు. అలాంటి వారికి శస్త్ర చికిత్స అందుబాటులో లేదు. వారికి పీఆర్‌పీ థెరపీతో ఉపశమనం ఉంటుంది.

**అరికాళ్లలో నొప్పి:** అరికాళ్లలో నొప్పి (మడమ నొప్పి)ని 'ప్లాంటార్ ఫేషి ఐటీస్' అంటారు. ఎక్కువగా నడవడం వల్ల, చెప్పులు లేకుండా పనిచేయడం వల్ల, గరుకు ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవడటం వల్ల మడమలో ప్లాంటర్ పొర తెగుతుంది. అప్పుడు మడమ (అరికా ళ్ల)లో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. నడవడం కష్టమవుతుంది. ఈ సమస్యకు కూడా సర్జరీ లేదు. పీఆర్‌పీ థెరపీ చక్కటి పరిష్కారం.

# తరచూ రక్త విరేచనాలు అవుతున్నాయి



మా బాబుకు పద్నాలుగు ఏండ్లు. ఆరు నెలల నుంచి తరచుగా విరేచనాలు అవుతున్నాయి. విరేచనం కొద్దికొద్దిగా అయ్యింది. కొన్నిసార్లు రక్తం కూడా పడింది. డాక్టర్ దగ్గరకు వెళ్తే మందులు ఇచ్చారు. వాటిని వాడినప్పుడు తగ్గడం.. కొన్నాళ్లకు మళ్లీ విరేచనాలు అవ్వడం సాధారణమై పోయింది. ఈ ఆరు నెలల్లో బరువు తగ్గాడు. ఎప్పుడూ నీరసంగా ఉంటున్నాడు. పరిష్కారం ఏంటి?

పిల్లలకు అప్పుడప్పుడూ విరేచనాలు కావడం సాధారణమే. వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల అలా జరుగుతుంది. అప్పుడప్పుడూ నీళ్ల విరేచనాలు కూడా అవుతాయి. కొన్నిసార్లు వాంతులతో మొదలవుతాయి. కొన్నిరోజులకు తగ్గుతాయి. తగ్గకపోతే లక్షణాన్ని బటి వైద్యం చేయించాల్సి ఉంటుంది. ఓఆర్ఎస్ నీళ్లు తాగడం, ప్రో బ్యాక్టీరియా పదార్థాలు తినడం వల్ల సాధారణ విరేచనాలు తగ్గుతాయి. కానీ ఆరు నెలల నుంచి పదే పదే విరేచనాలు అవ్వడం, రక్తం పడటం, బరువు తగ్గడం, నీరసంగా ఉండటం మంచి లక్షణాలు కావు. దీనికి ఏదైనా బలమైన కారణం ఉందేమో తెలుసుకోవాలి. ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అనే పేగు సంబంధమైన సమస్యలు ఉంటే ఇలాగే అవుతుంది. దానిని క్రాన్స్ డిసీజ్ అంటారు. ఇది పిల్లలకే కాదు పెద్దలకూ వస్తుంది. పేగుల్లో రియాక్షన్ వల్ల ఇన్‌ఫ్లమేషన్ కలుగుతుంది. ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తం పోవడం వల్ల రక్తహీనత బారినపడతారు. అందువల్ల నీరసంగా ఉంటారు. మీ ఇంట్లో ఇలాంటి లక్షణాలతో ఎవరైనా ఉన్నారా? అన్నది రాయలేదు. బహుశా లేకపోవచ్చేమో! పిల్లల వైద్యులను.. అలాగే గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని సంప్రదించి తీవ్రమైన, దీర్ఘకాల వ్యాధి కాదని నిర్ధారించుకోవాలి. ఒకవేళ ఇది ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అయితే దానికి చికిత్స ఉంది. ప్రత్యేకమైన మందులు వాడుతూ, కొన్ని ఆహార నియమాలు పాటిస్తే తగ్గుతుంది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పీడియాట్రీషియన్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని కలవండి.

# పిల్లల తెలివికి కాలుష్యం కాటు



పిల్లలు తమ బాల్యం తొలి సంవత్సరాల్లో ఎక్కువ మోతాదులో కాలుష్యానికి గురవుతే మెదడులో ఆలోచన, శరీర నియంత్రణకు సంబంధించిన భాగాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందట. ఎన్విరాన్‌మెంట్ ఇంటర్నేషనల్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ పరిశోధన ఈ విషయం వెల్లడించింది. వాయు కాలుష్యం పిల్లల మెదడు అభివృద్ధికి ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించింది. స్పెయిన్ దేశానికి చెందిన బార్సెలోనా ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఆధ్వర్యంలో ఈ పరిశోధన జరిగింది. పరిశోధన కోసం 3,626 మంది పిల్లల నుంచి సమాచారం సేకరించారు. వీళ్లంతా పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5, పార్టిక్యులేట్ మ్యాటర్ 10, నైట్రోజన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల కాలుష్యం బారినపడిన ప్రాంతాల్లో నివసించేవాళ్లే. పుట్టినప్పటి నుంచి మూడేండ్ల వరకు వాయు కాలుష్యం బారినపడితే శరీర కదలికలు, వినికిడికి సంబంధించిన మెదడు భాగాల్లో నాడుల మధ్య అనుసంధానం తక్కువగా ఉంటుందని ఈ పరిశోధన ఫలితాలు వెల్లడించాయి. అయితే, ఈ ఫలితాలను కచ్చితంగా నిర్ధారించడానికి మరింత అధ్యయనం అవసరమని పరిశోధకులు తెలిపారు.


## గ్రామపంచాయతీ కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు..!

### సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము



**జమ్మికుంట, తెలంగాణ దిశ :** ప్రత్యేక అధికారుల పాలనలో ఇల్లంద కుంట మండలం లోని గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంతంగా ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని మండల సిపిఎం కార్యదర్శి చెల్పూరి రాము. అన్నారు.స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ గ్రామపం చాయతీలలో పారిశుద్ధ పనులకు బ్లీచింగ్ పౌడర్, ట్రాక్టర్ డీజిల్, వీధిలైట్లు వెలగకపోయినా కొత్త లైట్లు వేయిం చడం విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నార న్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. వివిధ గ్రామాలలో మనుషులపై కోతులు, కుక్కలు, దాడి చేయడంతో పాటు గొర్రెలు మేకలను చంపుతున్నాయని కుక్కల బెడద కోతుల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవ దంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని చెల్పూరి రాము, అన్నారు.

# ఏఐ హబ్ గా భారత్....



బెంగళూరు, : ఈ ప్రపంచంలో ఎక్కడైనా సరే ఉత్పత్తికి తగ్గట్టుగా డిమాండ్ ఉంటేనే ఉపాధి లభిస్తుంది. ఉత్పత్తి అధికంగా ఉండే డిమాండ్ తక్కువగా ఉంటే ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. అలాగే డిమాండ్ అధికంగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉంటే అప్పుడు కూడా ఉపాధి అవకాశాలు ప్రభావితమవుతాయి.. అందువల్లే ఉ త్పత్తికి, డిమాండుకు వ్యత్యాసం ఉండకూడదని.. ఇవి రెండు సమాంతరంగా సాగిపోవాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. దీనినే ఆర్థిక శాస్త్ర పరిభాషలో క్షిణోపాంత సూత్రం అని పిలుస్తుంటారు. నేటి కాలంలో ఈ సిద్ధాంతాన్ని అనేక దేశాలు పాటిస్తుంటాయి.. కాకపోతే గడిచిన కొంతకాలంగా అన్ని దేశాలు అడ్డగోలు విధానాలను పాటిస్తున్న నేపథ్యంలో డిమాండ్ సప్లై అనే సిద్ధాంతం తడబాటుకు గురవుతోంది. అందువల్లే అన్ని దేశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధ వెంట పరుగులు తీస్తోంది. ఓపెన్ ఏఐ అనే కంపెనీ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అధిక్రమ క్రమంగా అన్ని రంగాలలో విస్తరించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం ఓపెన్ ఏఐ, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్ వంటి టాప్ ఐటి కంపెనీలు కృత్రిమ మేధ లో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. ఇవి ఎన్ని రకాలుగా ప్రయోగాలు చేసినప్పటికీ వినియోగం అనేది అంతిమంగా ఉండాలి. వినియోగం అనేది సరైన స్థాయిలో లేనప్పుడు కంపెనీలు తయారు చేసిన సాంకేతిక పరిజ్ఞానానికి అర్థం లేదు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించకపోతే మనుషులు వెనుకబడిపోతారు. ఈ విషయాన్ని గుర్తించి కేంద్రం సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేసింది. బహుశా ప్రపంచంలో ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో.. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 10 లక్షల మంది సిటిజన్లకు కృత్రిమ మేధ ఎలా వాడాలో ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఇదే విషయాన్ని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.. ఈ ప్రకారం వచ్చే కొద్ది రోజుల్లో కృత్రిమ మేధ మార్కెట్లో భారత్ మొదటి స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉంది.కృత్రిమ మేధ లో భారతదేశానికి చెందిన కంపెనీలు కూడా పనిచేస్తున్నాయి.. దిగ్గజ సంస్థలు చేయలేని అద్భుతాలను చేసి చూపిస్తున్నాయి.. ఇప్పటికే వాట్సాప్ లో మన దేశం లో భాషలను మొత్తం అనుసంధానం చేసే విధంగా పుచ్ ఏఐని అర్జిత్ జైన్ అనే వ్యక్తి ప్రవేశపెట్టాడు.. అరవింద్ శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రీ ప్లెక్సిటీ అనే ఏఐ టెక్నాలజీని రూపొందించాడు. ఇవన్నీ కూడా దిగ్గజ సంస్థల టెక్నాలజీని మించిపోయాయి. ఒక రకంగా ఐ, గూగుల్ ప్లే స్టోర్ లో టాప్ స్థానంలో ఉన్నాయి. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మీద ఇప్పుడే ప్రారంభ ప్రయోగాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇందులో భారత ఐటీ నిపుణులు అత్యంత కీలకంగా పనిచేస్తున్నారు. టాప్ కంపెనీలలో పనిచేస్తున్న నిపుణులు మొత్తం భారతదేశానికి చెందినవారే. వారంతా వేలకోట్ల ప్యాకేజీ ఆదుకుంటున్నారు..

అయితే త్వరలో భారత నిపుణులు కంపెనీలు ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఈ కంపెనీలు గనుక ఏర్పాటు అయితే.. కృత్రిమ మేధ లో సమూల మార్పులు వచ్చే అవకాశం ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద వినియోగదా రుల మార్కెట్ గా ఉంది కాబట్టి .. కృత్రిమ మేధకు జనాలను అలవాటు చేయిస్తే.. ఆ కంపెనీలకు తిరుగు ఉండదు.ఉదాహరణకు డిజిటల్ చెల్లింపులను తీసుకుంటే.. ప్రపంచంలో అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేస్తున్న దేశంగా భారత్ నిలిచింది.. జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయి. దీన్ని బట్టి భారత్ డిజిటల్ చెల్లింపుల్లో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడ జనానికి కృత్రిమ మేధను వాడే అలవాటు చేయిస్తే భారత్ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది. దాంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి . దానికి అనుబంధంగా మరిన్ని కంపెనీలు వస్తాయి. అప్పుడు దేశ జిడిపి పెరుగుతుంది.. ఇతర వ్యాపారాలు కూడా ముమ్మరం అవుతాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర మందిని అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## మెరుగైన వైద్యం కోసమే పల్లె దవాఖానాల ఏర్పాటు

### పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**జయశంకర్, తెలంగాణ దిశ :** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పల్లెలల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. నాడు భూపాలపల్లి నియోజక వర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఎం నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన(ఆయు ష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. నియోజకవర్గంలోని పల్లెలల్లో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను వినియోగిం చుకోవాలని కోరారు.

ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..: గాంధీయ మార్గాన్ని ఆచరిస్తూ, నిరాడంబరతో పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కొరకు అనునిత్యం శ్రమిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ మాజీ అధ్యక్షురాలు, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదినం సందర్భంగా ఈరోజు రేగొండలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి, వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ నాయకురాలుగా ఉన్న మీనాక్షి నటరాజన్ హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, సింప్లిసిటీగా ఉ ంటుందన్నారు. ఆమె సాధారణ రీతిలో పార్టీ కార్యక్రమాలకు హాజరవ్వడం జరుగుతుందని, అటు ఢిల్లీకి వెళ్ళినా, ఇటు హైదరాబాద్ కు వచ్చినా ఫ్లైట్ లో కాకుండా రైలులో ప్రయాణం చేస్తుందని అన్నారు. 2029 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ఏకైక లక్ష్యంగా మీనాక్షి నటరాజన్ అహర్నిశలు పనిచేస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. వారికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఎమ్మెల్యే వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారు.

## నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ ,తెలంగాణ దిశ: పంటలకు నానో యూరియా వినియో గంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇన్పుట్ డీలర్లు తో ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని, కావాల్సిన పోషకాలు అందడంతో పాటు శక్తి పర్యావరణహితమైనదని తెలిపారు. రైతులు దానివల్ల వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడి సాధించగల రని వివరించారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు, ఉ ద్యాన, సహకార సంఘాల సీఈవోలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ డెమో, గ్రామ సభల ద్వారా నానో యూరియా ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని సూచించారు. పురాతన విధానాలను మరిచి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడమే రైతులకు మేలు చేస్తుందని, అందుకే ప్రతి రైతుకు ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డీలర్లు ప్రతి రోజు ఎరువులు నిల్వలు స్టాకు బోర్డులో వ్రాయాలని తెలిపారు. యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లీస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రైతులను. ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని రైతులు అపోహపడొద్దని తెలిపారు. యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వినియోగించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిల్వలలో తేడా వచ్చినా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులపై రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 8977741771 లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నంబర్ 7893098307 నంబరు కు కాల్ చేసి రైతులు సమాచారం ఇవ్వాలని సూచించారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం ఎరువులు, విత్తన దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 371 ప్రయివేటు డీలర్ దుకాణాలు, 10 సహకార సంఘాల ఎరువుల దుకాణాలు ఉన్నాయని సహకార, వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తూ ప్రతి రోజు స్టాకు నిల్వలు ఈ పాస్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3120 ఎకరాల్లో వరి, 90 వేలకుపైగా ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, ఆయా పంటలకు ఆగస్టు మాసం వరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరుల దుకాణం యజమానులు దుకాణం ముందు తప్పనిసరిగా ఎరువుల నిల్వలపై బోర్డులను ఏర్పాటు చేయాలని ,అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు ప్రదర్శించాలని, ఏరోజుకారోజు ఎరువుల స్టాక్ వివరాలను అబోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పీ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి బాబు, సహకార అధికారి వాలియా నాయక్, మహదేవ పూర్ వ్యవసాయ శాఖ ఏడి శ్రీవ్యాల్, కోరమండల్ జిఎం సర్జన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో 24 ఫ్లోర్లతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

**వరంగల్, తెలంగాణ దిశ :** వరంగల్‌లో సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోంది. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ. 1,150 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఆస్పత్రి 2026 డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానుంది. ఇందులో 2 వేల పడకలు ఉంటాయి. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఉచితంగా లభించనున్నాయి. ఒకప్పుడు గవర్నమెంట్ హాస్పిటల్ అంటే.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నట్లుండేవి పరిస్థితులు. అయతే ప్రభుత్వాల చొరవ వల్ల ఈ పరిస్థితి మారుతోంది. నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. కొన్ని చోట్ల అధికారులు, వైద్యుల కృషి వల్ల ప్రైవేటు ఆస్పత్రిలో కన్నా మంచి సేవలు, సదుపాయాలు కలిగి ఉంటున్నాయి. ఈ క్రమంలో సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్యుల కోసం ఏకంగా 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురాబోతుంది. తెలంగాణ ప్రభుత్వం సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడం కోసం.. 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న ఈ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని వచ్చే సంవత్సరం అనగా 2026, డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. వచ్చే డిసెంబరు నెలాఖరులోపు ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం వరంగల్ కలెక్టర్ ఎంజీఎం ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు.అనేక అంశాలపైచర్చించారుకొత్తగా నిర్మి స్తున్న మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలోని 24 అంతస్తులను.. వైద్య విభాగాల వారీగా కేటాయించారు. వేర్వేరు అంతస్తుల్లో.. వేర్వేరు వైద్య విభాగా లకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఏమేం కావాలో నివేదిక తయారు చేసి.. జులై నెలాఖరులోగా అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అంతస్తుల వారిగా కేటాయింపులు ఇలా..

ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ కింద బేస్‌మెంట్ ప్రాంతంలో మెడికల్ ఆంకాలజీ అనగా క్యాన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత గ్రౌండ్ ఫ్లోర్‌లో అత్యవసర విభాగం, వృద్ధుల ఓపీ సేవలు, ఐసీయూ, ఫార్మసీ, సీటీ స్కాన్, న్యూబర్న్, లేబర్, మెడికల్ ఐసీయూ, ఆర్ఐసీయూ, ట్రామా ఐసీయూ, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ, జనరల్ సర్జరీ, కలర్ డాప్లర్,ఆర్థోపెడిక్ విభాగాలు రానున్నాయి.

1వ అంతస్తులో: ఈఎన్‌టీ, రుమటాలజీ, ఓపీ సేవలు, డెర్మటాలజీ, న్యూరోసర్జరీ, జనరల్ మెడిసిన్, ఎండోస్కోపి, జనరల్ సర్జరీ, ఎక్స్‌రే, డీఎస్ఏ, డెమో రూంలకు కేటాయించారు. 2వ అంతస్తులో: పిల్లల ఈఎస్ఆర్ అత్యవసర విభాగం, ఐసీయూ వార్డులు, నియోనాటల్ కేర్ యూనిట్‌కు కేటాయించారు. 3వ: ఐవీఎఫ్(సంతాన సాఫల్య కేంద్రం) వార్డు, ఆర్ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు (సుమారు 10 వరకు). 4వ: ఈఎన్‌టీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు. 5వ: డెంటల్ వార్డులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్(బీఎంటీ) యూనిట్, జనరల్ సర్జికల్ డెమో, జనరల్ మెడిసిన్‌కు కేటాయించారు. 6వ: ఆర్థోపెడిక్, ఎమర్జెన్సీ వార్డు. 7వ: ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సేవలు. 8వ: ఒబెసిటీ, గైనాకలజీ, ఈఎన్‌టీ, పీడియాట్రిక్ వార్డు, 9వ: మెడికల్ ఆంకాలజీ, శ్వాసకోశ వ్యాధులు, సర్జికల్ వార్డు. 10వ: ప్లాస్టిక్ సర్జరీ, డెర్మటాలజీ. 11వ: ఎండో క్రైనాలజీ, వృద్ధులు, రోగనిరోధక వ్యవస్థను కోల్పోయిన వారికి, మానసిక, డ్రగ్స్ అలవాటు బారినపడిన వారి చికిత్స వార్డులు. 12వ: సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, మానసిక రోగులు, మెడికల్ వార్డు ఏర్పాటు చేయనున్నారు. 13, 14వ అంతస్తుల్లో: సెమీ, వీఐపీ ప్రైవేటు గదులు. 15వ: బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేయనున్నారు.మిగిలిన 9 అంతస్తుల్లో ఆయా వైద్య విభాగాల ఫ్యాకల్టీకి కేటాయించేలా ప్రణాళికలకు రూపొందించారు. ఈ నెలాఖరు వరకు.. ఎంజీఎంలోని అన్ని వైద్య విభాగాల ప్రొఫెసర్లుఅందించే నివేదిక ఆధారంగా మార్పులుచేర్పులు చేయిస్తామని ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నోడల్ అధికారి తెలిపారు. ఈ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఒకే చోట.. అది కూడా ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

అంతా ఓకే, అడ్రస్సే తేడా కొట్టింది.. ప్రియుడితో కలిసి అడ్డంగా దొరికేసిన మహిళ..వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ. 1,150 కోట్ల వ్యయంతో నిర్మాణం మొదలుపెట్టిన ఈ ఆస్పత్రి నిర్మాణం దాదాపు పూర్తయింది. దీనిలో 2 వేల పడకలు అందుబాటులోకి రానున్నాయి. 2021 జూన్ 21న అప్పటి సీఎం కేసీఆర్ ఈ భవనా నికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది డిసెంబర్ చివరి నాటికి ఇది ప్రజలకు వైద్య సేవలు అందించనుంది.



# పాలకుర్తి మండలం లో 71.86 మెట్రిక్ టన్నుల యూరియా ఉంది

## పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్



**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** పాలకుర్తి మండలం లో 71.86 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. మండలం లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి ..ఎలాంటి కొరత లేదు అని పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు... పాలకుర్తి మండలంలో వ్యవసాయ అధికారి మరియు విస్తరణ అధికారులు వ్యవసాయ సహకార పరపతి సంఘం – కన్నాల, శ్రీరామ ట్రేడర్స్– పాలకుర్తి ,వాసవి ఫెర్టిలైజర్– బసంత నగర్, ఓం సాయి ఫెర్టిలైజర్స్ మరియు శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ – కుక్కల గూడరు లో యూరియా రికార్డులు తనిఖీ చేశారు ,రికార్డులో ఉన్న స్టాక్, గోదాములో ఉన్న సరుకులను సక్రమంగా ఉన్నాయా? లేదా? అని పరిశీలించారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ప్రాథమిక సహకార సంఘాలు కన్నాల మరియు మేడిపల్లి (కుక్కల గూడూరు గ్రామంలో మరియు ఈసాలతక్కలపల్లి లో గ్రామ బ్రాంచ్ లైసెన్సు కలగి ఉన్న ) కేంద్రాలు నందు మరియు డీసీఎంఎస్ పుట్నూరు ద్వారా రైతులకు యూరియా నిరంతరంగా సరఫరా చేస్తోంది అని తెలిపారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు లేదా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తో పాటు డీలర్



లైసెన్సు సస్పెండ్ కి గురవుతుంది అని హెచ్చరించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మనిఈ సందర్భంగా వారు హెచ్చరించారు. యూరియా విషయంలో రైతులకు మీకేదైనా ఇబ్బంది కలుగుతే వెంటనే సంబంధిత ఏఈఓ ని ( క్లస్టర్ అధికారి మరియ మీ గ్రామ ఏ ఈ ఓ ను) సంప్రదించి తెలియపరచగలరు వారు వెంటనే మీకు యూరియా విషయంలో సహాయపడతారు అని పేర్కొన్నారు.ఎరువుల డీలర్లకు యూరియా అమ్మకాల విషయంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి,పెద్దపల్లి ఆదేశానుసారముగా పలు సూచనలు జారీ ప్రతి డీలరు యూరియా స్టాక్ ఎంత ఉన్నదో నోటీసు బోర్డులో అందరికీ కనబడేటట్టు లేటెస్ట్ స్టాక్ వివరాలు తెలియపరచాలి అని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది విస్తీర్ణ అధికారులు పర్యవేక్షణలో యూరియా అమ్మకాలు చేపట్టాలి పేర్కొన్నారు. ఒక డోసు కు తీసుకున్న రైతు , రాబోవు రెండో లేదా మూడో డోస్ వరకు బస్తాలు ఇవ్వరాదు మరియు రైతులు ఇంటి వద్ద నిలువ చేయరాదు ,ఇదే యూరియా అమ్మకాలలో కీలకమైన విషయంగా భావించండి స్పష్టం చేశారు .యూరియా స్టాక్ వెంట డిడి నెంబర్లు వస్తున్నాయి, కావునా రైతుకు ఈపాస్ మెషిన్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలి, ఆఫ్ లైన్లో అమ్మితే, అతని లైసెన్సు క్యాన్సల్ అవుతుంది. స్టాక్ మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ ఏప్పుడు సమానంగా ఉండాలి అన్నారు. డీలర్లు యూరియా లేదని చెప్పి రైతులకు చెప్పి, వాళ్ల బంధువులకు, మిత్రులకు ఫోన్స్ చేసి వారికి ఒక్కొక్కరికి పెద్ద మొత్తంలో యూరియా బస్తాలు ఇస్తున్నట్టు కలెక్టర్ కి ఫిర్యాదులు అందాయి. ఇది క్షమించ రాని నేరము మరియు డీలర్ల పై క్రిమినల్ కేసులు చేయబడతాయి అని హెచ్చరించారు. రైతులను మీ షాపుల ముందు ఎక్కువ సేపు నిలబడకుండా వెంటనే బస్తాలు ఇచ్చి పంపి వేయాలి. షాప్ లో ముందు రైతుల గుంపు ఉండరాదు అని పేర్కొన్నారు. అందరు డీలర్లు పైన చెప్పిన జిల్లా కలెక్టర్ నియమాలు తూచా తప్పకుండా పాటించగలరు, లేనిచో మీ ఎరువుల లైసెన్సులు సస్పెండ్ లేదా క్యాన్సల్ చేయబడునని హెచ్చరించుచున్నాము అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు బి .శశిధర్ , ఎం.యోజన , జే .సుష్మ పాలుగున్నారు.

# వసతి గృహాల బాట పట్టిన ప్రత్యేక అధికారులు



**జయశంకర్ , తెలంగాణ దిశ :** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రత్యేక అధికారులు వసతి గృహాల బాట పట్టారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేశారు. జిల్లాలోని అన్నిఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులు హాస్టళ్లను సందర్శించారు. విద్యార్థులకు భోజనం, ఉండేందుకు వసతి, హాస్టల్ శుభ్రత, తాగునీరు, విద్యుత్ సరఫరా, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై అధికారులు పరిశీలన చేశారు.. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు హాస్టల్ వంటగదులు, భోజన క్రమం, ఆరోగ్య నిబంధనలు, హాజరు పట్టికలు, మరుగుదొడ్లు, మంచినీటి పరిస్థితిని పరీక్షించారు. అవసరమైన మార్పులు, మెరుగుదలలపై వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్ కు సమర్పించనున్నారు. ప్రతి వసతి గృహం విద్యార్థులకు సురక్షితంగా, ఆరోగ్యంగా, శుభ్రంగా విద్యాభ్యాసానికి అనువుగా ఆహ్లాదకరంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు మూకుమ్మడిగా హాస్టళ్ల బాట పట్టారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం సహించొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి**

**సీజనల్ వ్యాధుల పై మండలంలో ప్రణాళికాబద్ధంగా సర్వే నిర్వహించాలి**

**ఎరువుల కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్యలు**

**కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**





**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, జడ్పిహెచ్ఎస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, పీ.హెచ్.సి సబ్ సెంటర్, కమన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల భవితా కేంద్రం, ప్రాథమిక పాఠశాల , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షహా కమాన్ పూర్ మండలంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ప్రయోగశాల, గ్రంథాలయాల ను ప్రారంభించారు. ఐ.ఎఫ్.పి.బీ. ప్యానెల్స్ ద్వారా పాఠ్యాంశాలకు సంబంధించిన ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి చాలా కీలకంగా ఉంటుందని, బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. గణిత ప్రయోగశాల వివిధ పరికరాల పనితీరును తెలుసుకొని గణిత ఉపాధ్యాయుని కలెక్టర్ ప్రశంసించారు. గ్రంథాలయం లోని పేద పుస్తకాలను గమనించి ఆధునికరణ కోసం లేటెస్ట్ బుక్స్ అందిస్తామని తెలిపారు. పేరపల్లి ప్రాథమిక పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను కలెక్టర్ మంజూరు చేశారు. సకాలంలో పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమాన్ పూర్ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రొంపికుంట పాఠశాలలోనే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులకు న్యాయమైన ఆహారాన్ని అందించాలని, ప్రతి విద్యార్థికి రీడింగ్ విత్ మీనింగ్ రావాలని సూచించారు. రొప్పికుంట గ్రామంలో 208 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా, 55 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, 153 ఇండ్లు పెండింగ్ ఉన్నాయని, శ్రావణమాసంలో మంచి ముహూర్తాలు ఉన్నందున లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని, (పీ.ఎం.ఏ.వై.జి) యాప్ లో ఇందిరమ్మ లబ్ది దారులను త్వరగా నమోదు చేయాలని ఎంపిడిఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఫీవర్ సర్వే ఎలా జరుగుతుంది, బరువు, ఎత్తు తక్కువ పిల్లలు ఎంతమంది ఉన్నారు వంటి వివరాలను పేరపల్లి పల్లె దవాఖానాలో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. కమాన్ పూర్ పి.హెచ్.సి సందర్శించిన కలెక్టర్ అసంక్రమిత వ్యాధుల పై మండలంలో ప్రణాళిక ప్రకారం సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. టీబీ కేసులకు సంబంధించి మరోసారి సమగ్ర కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. పి.హెచ్.సి లో ఔట్ పేషెంట్ సేవలు పెంచాలని అన్నారు. తేలు ,పాములు కుడితే, కుక్కలు, కోతులుకరిస్తే అందించాల్సిన మందుల స్టాక్ అందుబాటులోఉంచాలనికలెక్టర్ పేర్కొన్నారు.కమాన్ పూర్ మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఎక్కడ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ మంథని డాక్టర్ రవి సింగ్, కమాన్ పూర్ ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి మారుతి, పంచాయతీరాజ్ ఏఈ జగదీష్, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, డి.ఈ . దస్తగిరి,ఎం.ఎల్.హెచ్.పి. డాక్టర్ సంగీత, వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం మహిళామణులకు అందించిన వరం

**నర్సంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలయి శ్రీనివాస్..**



నర్సంపేట: తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సి ఎం రేవంత్ రెడ్డి అందించడం ఓ వరం లాంటిదని నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాల్వాయి శ్రీనివాస్ అన్నారు.ఇప్పటివరకు రాష్ట్రం లో 200 కోట్లు మహిళలు ఉచిత రవాణా ప్రయాణాలు చేసి 6680 కోట్లు ప్రయాణ ఛార్జిలను ఆదా చేసుకున్న సందర్భంగా బస్టాండ్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మణులు అందరికి ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో, నర్సంపేట డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచిర్యాంకులు తెచ్చుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** ప్రతి విద్యార్థి పదవ తరగతిలో శ్రద్ధగా చదివి మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ బోయ శ్రీ హర్ష అన్నారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన గణిత ప్రయోగ శాల,పాఠశాల గ్రంథాలయములను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రారంభించారు.కమాన్ పూర్ మండల సందర్శనలో భాగంగా, రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, భవిత కేంద్రం, మరియు ఉన్నత పాఠశాలలను సందర్శించి, ఆవరణలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ.. ఐఎఫ్పి ప్యానల్ ద్వారా ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి,, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని హితవు పలికారు. ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాల మరియు పాఠశాల గ్రంథాలయములను ప్రారంభించారు. గణిత ప్రయోగశాలలోని వివిధ పరికరాల పనితీరును, వాటి ప్రాముఖ్యతను.. గణిత ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొని ప్రశంసించారు. గ్రంథాలయమును సందర్శించి ,వివిధ రకాల పుస్తకాలను గమనించి, గ్రంథాలయ ఆధునికీకరణ కోసం లేటెస్ట్ బుక్స్ పంపించే ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు ఇల్లందుల విజయ్ కుమార్ గణిత ఉపాధ్యాయులు మల్లేశ్వర్ రావు, తెలుగు ఉపాధ్యాయులు, భరత్ కుమార్, రమేష్, రాజేశ్వర్ రావు, సతీష్, శంకర్, రజనివందన, రజిత కుమారి, నంబయ్య, ఖలీక్, రేణుక, స్రవంతి, ఈశ్వరయ్య,లు పాల్గొన్నారు...

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మిడ్‌కాన్ 2025 మహాసభలు ఘన విజయం



**కరీంనగర్, తెలంగాణ దిశ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో నిర్వహించిన మిడ్‌కాన్ 2025 కార్యక్రమం అంగరంగ వైభవంగా, అపూర్వ విజయంతో ముగిసింది. దేశవ్యాప్తంగా మాత్రమే కాకు ండా, విదేశాల నుండి కూడా వాసవి క్లబ్ ప్రముఖులు, సభ్యులు భారీ సంఖ్యలో హాజరై, ఈ సదస్సును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఈ మహాసభలకు వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెం ట్ ఇరుకుల్ల రామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేయగా, మిడ్‌కాన్ ప్రోగ్రామ్ ఛైర్మన్ బోడ సూర్యప్రకాశ్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు. క్లబ్ ఐ.ఈ.ఎస్. అధికారులు, మాజీ అధ్యక్షులు, గవర్నర్లు, ప్రతిష్టాత్మక స్థానాల్లో ఉన్న అనేక మంది ప్రముఖులు ఈ వేడుకకు హాజరై, వాసవి సంస్థ వ్యవస్థాపక ఆలోచనలను, సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వాసవి క్లబ్ ప్రోత్సహిస్తున్న సేవా, సామాజిక కార్యక్రమాలు నిజమైన ప్రజాహితానికి మార్గదర్శకాలు. మిడ్‌కాన్ వంటి కార్యక్రమాలు సభ్యుల మధ్య ఐక్యతను, బాధ్యతను, సేవాభావాన్ని మరింత పెంచుతాయి అని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన వాసవి కాపుల్స్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, వనితా క్లబ్ అధ్యక్షురాలు జిల్లా రజిత, శాతవాహన క్లబ్ అధ్యక్షుడు మునీందర్, ఏంజెల్స్ క్లబ్ నుంచి వజ్రలక్ష్మి, వాగ్దేవి క్లబ్ అధ్యక్షురాలు రూపశ్రీ, ఎం.ఆర్. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ తిరుమలేష్ తదితరులు వేదికపై చురుకుగా పాల్గొన్నారు.

# రాయితీ యూరియా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యా, తెలంగాణ దిశ :** రైతు సంక్షేమంలో భాగంగా వ్యవసాయ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ యూరియా పక్కదారి పట్టి దుర్వినియోగం కాకుండా టాస్క్ బృందాలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రాయితీ యూరియాను రైతులకు అందిస్తుందని ఇదే అదనుగా నకిలీ యూరియాను తయారుచేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని దీనివల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ చర్యలు నివారించేందుకు మండల డివిజన్ జిల్లాస్థాయి బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి బృందంలో తహసిల్దార్ మండల వ్యవసాయ అధికారి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉంటారని డివిజన్ స్థాయి బృందంలో రాజస్వ మండల అధికారి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎ. సి. పి./ డి. ఎస్. పి. ఉంటారని జిల్లా స్థాయి బృందంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జిల్లా వ్యవసాయ అధికారి డి. సి.పి. ఉంటారని తెలిపారు. బృంద సభ్యులు తమ పరిధిలోని అనుమానిత తయారీ కేంద్రాలు, అనధికారక డి.ఈ.ఎఫ్. ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించాలని తనిఖీల సమయంలో అనుమానిత యూరియా నిల్వలు లభించినట్లయితే స్వాధీన పరుచుకోవాలని యూరియా నమూనా సేకరించి వేప నూనె పూత ఉండడంపై ల్యాబ్ పరీక్ష నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బృంద సభ్యులు తాము తనిఖీ చేసిన నివేదికలు ప్రతివారం జిల్లా వ్యవసాయ అధికారికి తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# క్షయ వ్యాధి నివారణలో పోషకాహారం కీలకం

**ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నాగేశ్వర్ రావు**



**మహబూబాబాద్, తెలంగాణ దిశ :** భారతదేశం నుంచి టీబీ (క్షయ వ్యాధి) నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా. నాగేశ్వరరావు అన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో క్షయ వ్యాధి గ్రస్తులకు కాలోజి వాకర్స్ అసోసియేషన్ సహకారంతో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "క్షయ వ్యాధి తగ్గించేందుకు క్రమంగా మందులు వాడటం తప్పనిసరని అలాగే మంచి పోషకాహారం తీసుకోవడం ద్వారా శరీర సామర్థ్యం పెరుగుతుందని, త్వరగా కోలుకోవచ్చని తెలిపారు. అనంతరం న్యూట్రిషన్ కిట్లు అందించిన కాలోజి వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి డా. మౌనిక, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్, కాలోజి వాకర్స్ సభ్యులు పాశం మల్లారెడ్డి, కిషన్ నాయక్, విద్యాసాగర్, శ్రీనివాస్ వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్, ఆరోగ్య శాఖ సిబ్బంది రాజేందర్, అశోక్, అక్బర్ మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# సుఖోయ్-57పై ఇండియా దృష్టి పెట్టిందా?

న్యూఢిల్లీ: భారతీయ వైమానిక దళం ఇవాళ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. మిగ్-21 యుద్ధ విమానాలకు సెప్టెంబర్‌లో వీడ్కోలు పలకనున్నట్లు చెప్పింది. అయితే ఈ నేపథ్యంలో రష్యన్ తయారీకి చెందిన అత్యాధునిక ఫిఫ్త్ జరేషన్ యుద్ధ విమానం సుఖోయ్-57(%ూబ%-57)పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ కోణంలో కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల బెంగుళూరులో జరిగిన ఎయిర్ షోలో ఆ వార్ ప్లేన్‌ను ప్రదర్శించారు. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం.. ఇజ్రాయిల్, హమాస్ మధ్య వార్, ఇటీవల ఇండో పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో వైమానిక ఆయుధాలపై సమీక్ష నిర్వహించాల్సి వస్తున్నది. ప్రత్యర్థి దేశాల వద్ద ఉన్న అత్యాధునిక యుద్ధ విమానాలకు దీటుగా తమ సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అయితే రష్యాకు చెందిన మిగ్-21కు గుడ్‌బై చెప్పి.. సుఖోయ్-57కు ఎక్కువ ప్రియార్టీ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది.

వాస్తవానికి ఇండియా తన దేశీయ టెక్నాలజీతో ఫిఫ్త్ జనరేషన్ జెట్‌ను తయారు చేస్తున్నది.

అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఏఎంసీఏ)ను డెవలప్ చేస్తున్న విషయం తెలిసిందే. స్టీల్త్, మల్టీరోల్, సింగిల్ సీట్, ట్విన్ ఇంజిన్ సామర్థ్యంతో దీన్ని తయారు చేస్తున్నారు. ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ దీన్ని డిజైన్ చేసింది. సుమారు రెండు బిలియన్ల డాలర్ల ఖర్చుతో దీన్ని డెవలప్ చేస్తున్నారు. 2035లో ఉత్పత్తి ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏఎంసీఏ ఎంకే-1, ఏఎంసీఏ ఎంకే-2 దశల్లో ఏఎంసీఏ విమానాలను డెవలప్ చేయనున్నారు. ఎంకే2 ద్వారా ఎక్కువ శాతం స్టీల్త్, ఏఐ ఇంటర్ఫేస్ సామర్థ్యంపై ఫోకస్ చేయనున్నారు. సుఖోయ్-30 ఎంకే1 తరహాలో ఏఎంసీఏ విమానం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

అమెరికాకు చెందిన ఎఫ్-35 తరహాలో .. రష్యన్ సుఖోయ్-57 ఉంటుదని నిపుణులు భావిస్తున్నారు. సిరియా, ఉక్రెయిన్ యుద్ధాల్లో సుఖోయ్-57ను వాడారు. దీనికి సంబంధించిన ప్రొడక్షన్, టెక్నాలజీ షేరింగ్ అంశాన్ని భారత్‌తో చర్చించినట్లు గతంలో రష్యా చెప్పింది. వాస్తవానికి గతంలో సుఖోయ్-57 అంశంలో ఓ ప్రాజెక్టుతో ఒప్పందం కుదుర్చుకున్నా.. మళ్లీ ఆ ప్రాజెక్టు నుంచి ఇండియా తప్పుకున్నది. సుఖోయ్-57లో ఎక్స్‌పోర్ట్ వేరియంట్ ఎస్‌యూ-57ఈని కూడా తయారు చేశారు. అనేక వైమానిక ప్రదర్శనల్లో ఆ వేరియంట్‌ను ప్రజెంట్ చేశారు. రష్యా ఇప్పటి వరకు 42 సుఖోయ్-57 యుద్ధ విమానాలను ఉత్పత్తి చేసింది. ఎఫ్-35తో పోలిస్తే దీని ధర తక్కువే. భవిష్యత్తు టెక్నాలజీని దృష్టిలో పెట్టుకుని సుఖోయ్-75 చెక్‌మేట్ విమానాలను కూడా రష్యా డెవలప్ చేస్తున్నది. అమెరికన్ ఎఫ్-35, చైనాకు చెందిన షెన్‌యాంగ్ జే-35 లాంటి వాటితో ఇది పోటీపడగలదు. ఆర్టిఫిషియల్ ఇంటెజెన్స్ సామర్థ్యంతో ఆ యుద్ధ విమానాన్ని తయారు చేశారు. ప్రస్తుతం టెక్నాలజీ ప్రకారం ఎఫ్-35 యుద్ధ విమానాలు వెనుకబడి ఉన్నాయని, ఈ నేపథ్యంలో సుఖోయ్-57పై ఇండియా ఫోకస్ పెట్టే అవకాశాలు ఉన్నట్లు డిఫెన్స్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ప్రభుత్వ దవాఖానలో మొరాయించిన లిఫ్ట్..

## భయాందోళనలో రోగులు



**నిజామాబాద్ , తెలంగాణ దిశ :**నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జిల్లా జనరల్ హాస్పిటల్‌లోని లిఫ్ట్ మొరాయించింది. ఉదయం దవాఖానలోని పై అంతస్తుల నుంచి రోగులు, వారి బంధువులు లిఫ్ట్ లో కిందికి వస్తుండగా అర్ధాంతరంగా నిలిచిపోయి ంది. దాదాపు 15 మంది లిఫ్ట్ లో ఉండడం, అది మధ్యలో ఆగిపోవడంతో వారు ఆందోళనకు గురయ్యారు. ప్రాణం కాపాడుకు నేందుకు వచ్చిన రోగులకు ఊపిరి పోయేంత పని అయిందని భయాందోళనకు గురయ్యారు.

దవాఖానలో సెక్యూరిటీ, లిఫ్ట్ విభాగాలను పర్యవేక్షించాల్సిన సిబ్బంది లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. లిఫ్ట్ బాయ్ లు లేకుండానే లిఫ్ట్ లో ప్రయాణించడంతో ఈ పరిస్థితి తలెత్తిందని రోగులు ఆరోపించారు. రోగుల ఆర్తనాదాలతో అప్రమత్తమైన సిబ్బంది అష్ట కష్టాలు పడి సమస్యను పరిష్కరించారు. ప్రభుత్వ దవాఖానలో పాలన అస్తవ్యస్తంగా ఉందని, పట్టించుకునే నాథులు కరువయ్యారని రోగులు ఆరోపించారు.

# ములుగు జిల్లాలో దంచి కొడుతున్న వానలు



## - మల్లూర్ లో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

**ములుగు, తెలంగాణ దిశ :** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలోని అత్త చెరువు తూము లీకేజీతో చెరువులోకి వచ్చిన వరద నీరు సమీపంలోని బెస్తవాడ( మైసమ్మ సెంటర్) లోని ఇళ్లలోకి చేరాయి. సోమవారం రాత్రి నుండి మండలంల కురుస్తున్న భారీ వర్షానికి చెరువులోకి చేరిన వరద నీరంతా తూము లీకేజీ నుండి ఇళ్లలోకి చేరడంతో చెరువు సమీపంలోని బెస్తవాడ కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. చెరువు తూము లీకేజీ విషయం ఎండాకాలంలో సంబంధిత ఐబీ, రెవెన్యూ, పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని, దాని ఫలితంగానే చెరవులోకి చేరిన వరదనీరు తమ ఇళ్లను ముంచేసిందని బాదితులు ఆరోపిస్తున్నారు.వాడలోని ప్రతి ఇంటిలోకి నడుములోతు చేరిన వరద నీటితో ఇళ్లు మొత్తం మునిగిపోయిన పరిస్థితి నెలకొనడంతో ఆయా కుటుంబాలలోని వృద్ధులు, చంటి పిల్లలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం ఇలాగే కొనసాగితే చెరువు కట్ట తెగి తాము నిరాశ్రయులమవుతామని ఆయా కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత రెవెన్యూ, పోలీస్, ఐబీ అధికారులు స్పందించి వెంటనే తూము లీకేజీకి మరమ్మత్తులు చేసి ముంపుకు గురైన కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు.

ఏటూరునాగారం - బూర్గంపహాడ్ రహదారి పై పడిన గండి : మంగపేట మండలంలోని గంపోనిగూడెం వ్యవసాయ మార్కెట్



సమీపంలో ఉన్న ఏటూరునాగారం-సారపాక డబుల్ లేన్ అంతర్ రాష్ట్ర ప్రధాన రహదారి వరద ఉధృతికి గండిపడింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సమీప అడవుల్లోంచి వచ్చిన వరద గిరిజన పెట్రోల్ బంక్ దగ్గర కల్వర్టు మీదుగా వేగంగా ప్రవహించింది. దీంతో రహదారి సగం నేలకొరిగిపోయి, దాని కింద ఉన్న 10 అడుగుల లోతైన భారీ సిమెంట్ మోరీలు బయటపడ్డాయి. విషయం తెలుసుకున్న ఎస్సై టీవీఆర్ సూరీ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని గండికి గురైన ఏటూరునాగారం-సారపాక డబుల్ లేన్ రహదారి పరిశీలించారు. ప్రమాదాన్ని నివారించేందుకు రహదారి మధ్య భాగాన్ని బారికేడ్లతో తాత్కాలికంగా మూసివేశారు. వరద ప్రవాహం మరింత పెరిగితే ఈ మార్గం పూర్తిగా తెగిపోయే ప్రమాదం ఉందని, అటు ఉమ్మడి వరంగల్, ఇటు ఖమ్మం జిల్లాలు, అంతేకాదు తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య రాకపోకలు స్తంభించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ఆగస్టు15న సీఆర్డీఏ సొంత భవనం ప్రారంభం

విజయవాడ, తెలంగాణ దిశ :ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆగష్టు 15న సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. రాజధాని ప్రాంతంలోని రాయపూడిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో ఈ భవనం నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఇది నగర పాలనకు మరింత సులువుగా ఉ ంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం విజయవాడలో ఉన్న సీఆర్డీఏ కార్యాలయాన్ని మెప్మాకు అప్పగించనున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలి శాశ్వత భవనం పనులు ముగింపు దశకు వచ్చాయి. తొలి భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది..

ఈ మేరకు ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. అమరావతిలో సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని ఆగష్టు 15 నాటికి సిద్ధం చేయాలని ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం శాశ్వత భవనం ఆగష్టు 15న ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాయపూడిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సీఆర్డీఏ శాశ్వత భవనం నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు తొలి శాశ్వత భవనం ప్రారంభోత్సవానికి ప్రభుత్వం వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే రాజధాని నగర పాలన మరింత సులువు అవుతుందని భావిస్తున్నారు.ఈ సీఆర్డీఏ శాశ్వత భవనం పనులు అనుకున్న సమయానికి పూర్తిచేసే పనిలో ఉన్నారు. ఈ మేరకు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గతేడాది అక్టోబరు 19న ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పునర్నిర్మాణ పనులను ఇక్కడి నుంచే ప్రారంభించిన సంగతి తెలిసిందే. అప్పుడు చంద్రబాబు చేతుల మీదుగా ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆ పనులు ముగింపు దశకు వచ్చాయంటున్నారు.. ఆగష్టు 15కు ప్రారంభించాలని భావిస్తుండటంతో ఆ పనుల్ని మరింత వేగవంతం చేశారు అధికారులు. ఈ సీఆర్డీఏ శాశ్వత కార్యాలయం కోసం

ఈ భవనాన్ని దాదాపు 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యాలయం బిల్టప్ ఏరియా ఏకంగా 2.42 లక్షల చదరపు అడుగులు. ఈ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రో ల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు.. దీని ద్వారా అమరావతి నగరంలోని ట్రాఫిక్, భద్రత, పారిశుద్ధ్యం, వరదలు వంటి వాటిని రివ్యూ చేయొచ్చు. ఈ సీఆర్డీఏ శాశ్వత కార్యాలయ భవనం అందుబాటులోకి వస్తే.. ప్రస్తుతం విజయవాడలో ఉన్న సీఆర్డీఏ కార్యాలయాన్ని మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ)కు అప్పగించాలని నిర్ణయించారు. మొత్తం మీద అమరావతిలో తొలి శాశ్వత భవనం ప్రారంభించే దిశగా అడుగులు పడుతున్నాయి.

# రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

## వరంగల్ రైతు డిక్లరేషన్ తో రైతులకిచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ విస్మరించింది



కరీంనగర్ కాంగ్రెస్ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని , రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా ఇన్చార్జి,రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్, జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో రోజున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నేతలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో,వరంగల్ రైతు డిక్లరేషన్ తో రైతులకిచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచిపోయిందని, ఇప్పటికైనారేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగా నికి ఇచ్చిన హామీలన్నీ బేషరతుగా అమలు చేయాలని , వరంగల్ రైతు డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని, పది రకాల పంటలకు వరి, మొక్కజొన్న, కందులు , సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజోన్న, చెరుకు , జొన్న పంటలకు రూ.500 బోనస్ చెల్లించాలని , రైతు భరోసా ఎకరాకు 15 వేలు చెల్లించాలని, రైతు భరోసాను కౌలు రైతులకు వర్తింపజేయాలని , వ్యవసాయ కూలీలకు 12 వేలు చెల్లించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందించాలని, పండ్ల తోటను ఆదుకోవాలని, ప్రతిజిల్లాలో విజిలెన్స్, మానిటరింగ్‌విభాగం ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి., జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, మహేందర్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బీసీ ద్రోహుల పార్టీ

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

**జయశంకర్ భూపాలపలి, తెలంగాణ దిశ :**బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చడం కుదరదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు ఢిల్లీలో ప్రకటించడాన్ని బీసీలమంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని, బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే బిజెపి బీసీల ద్రోహుల పార్టీగా చరిత్రలో నిలిచిపోతుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థిగా ఉన్నప్పుడే ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఆయనకు ఉందని, ఇప్పుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత తొలిసారి చేపట్టిన ఢిల్లీ పర్యటనలో సామాజిక రిజర్వేషన్లపై తనకున్న వ్యతిరేక భావాన్ని, బీసీ రిజర్వేషన్లపై లేనిపోని అబద్ధాలు చెబుతూ విషం వెళ్లగెక్కాడని మహేందర్ గౌడ్ ఆరోపించారు. రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం సీలింగు విధించిందని చెబుతున్న రామ్ చందర్ రావు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో పరిమితి దాటి 60 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న విషయం స్వతగా న్యాయవాది అయిన ఆయనకు తెలువదా? అని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. బిజెపి పార్టీలో బీసీ నేతలను పార్టీ నుండి పొమ్మనకుండా పొగ పెట్టి గెంటివేసే కుట్ర జరుగుతుందని, అందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉపరాష్ట్రపతి జనదేవ్ దన్కర్ చేత రాజీనామా చేయించారని, హర్యానా గవర్నర్ దత్తాత్రేయను పదవి నుండి తొలగించారని, బీసీ సీఎం నినాదంతో ఎన్నికలకు వెళ్ళిన బిజెపి కనీసం ప్రతిపక్ష నేత కూడా అత్యంత సీనియర్ నాయకులు..నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికైన రాజా సింగ్ కు ఇవ్వకుండా అవమానించి పార్టీలో నుండి గెంటివేశారని, అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలకు ఇస్తామని నమ్మించి ఇవ్వకుండా మోసం చేశారని, మహేందర్ గౌడ్ బిజెపిపై మండిపడ్డారు. బిజెపి బీసీలను పార్టీ నుండి పంపించడం ఉపరాష్ట్రపతితో ఆగదని, భవిష్యత్తులో బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీని కూడా ప్రధాని పీఠం నుండి దించి వేయడానికి కుట్రలు చేస్తున్నారని మహేందర్ గౌడ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై బిజెపి నేతలు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని 42 శాతం బీసీ రిజర్వేషన్లు 10 శాతం ముస్లిం సామాజిక వర్గానికి కేటాయిస్తున్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతుంటే, డాక్టర్ లక్ష్మణ్ మాత్రం బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని చెబుతున్నారని, ఇప్పుడు తీరా రామ్ చందర్ రావు మాత్రం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం కుదరదని చెప్తుండడం చూస్తే బీసీ రిజర్వేషన్ల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి వారి మాటలే నిదర్శనమన్నారు. నాటి మండల కమిషన్ నుండి మొదలుకుంటే నేటి బీసీ రిజర్వేషన్ల వరకు బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నదని దీనిని బిజెపి పార్టీలో ఉన్న బీసీలంతా



గ్రహించి బిజెపికి రాజీనామా చేసి బీసీల నిరసనను తెలియజేయాలని కోరారు. బిజెపిలో అగ్రకులాల హిందువులకు ఒకరకంగా బీసీ హిందువులపై ఇంకొక రకంగా వ్యవహరిస్తూ బీసీ హిందువులపై కక్షగట్టి వివక్షతతో వ్యవహరిస్తుందని, ఈ వైఖరి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీసీలంతా ఏకమై బిజెపిని రాజకీయంగా భూస్థాపితం చేస్తారని మహేందర్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు. 48 గంటల్లోగా బీసీ రిజర్వేషన్లపై బిజెపి పార్టీ కానీ రామ్ చందర్ రావు చేసినటువంటి వాక్యాలు ఉపసంహరించుకోకపోతే బిజెపి కార్యాలయం ముందు చాకిరేవు నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

# ఆకాశవాణి అభిమాని గట్ల వెంకటేష్

**కమాన్ పూర్, తెలంగాణ దిశ :**కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గట్ల వెంకటేష్ ఆకాశవాణి అభిమాని అనేదానికి సంకోచం లేదు. చేసేది టైలర్ వృత్తి అయిన నిత్యం రేడియోలో పాటలు వార్తలు వ్యవసాయ వార్తలు వంటి వినడం ఆయన హాబి. ఇప్పటికి కూడా రోజు వారీగా ఆయన ఆకాశవాణిలో వచ్చే వివిధ కార్యక్రమాలను తూచా తప్పకుండా వింటుంటాడు. గతంలో టీవీ లేని సమయంలో అందరూ రేడియో పై ఆధారపడి వినేవారు. నేడు టీవీలు వచ్చిన ఆయన మాత్రం నిత్యంఆకాశవాణిలో రైతుల సమాచారం మార్కెట్ ధరలు ఆరోగ్య సలహాలు జానపద గీతాలు వంటి వాటిని వినడం జరుగుతుంది. ఆయన ఇటీవలే హైదరాబాదులోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో అడవి రాజబాబు అభినందన సభలో తెలుగు రాష్ట్రాల శ్రోతలు పాల్గొన్నా రు. అడవి రాజబాబు ఆకాశవాణిలో 33 సంవత్సరాల పాటు పనిచేసి పలువురి మన్నల్ని పొందారు, ఈ కార్యక్రమానికి వెళ్లిన గట్ల వెంకటేష్ ను మరియు కొందరిని ఆకాశవాణి ప్రియులను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే రోజున జాతీయ ప్రసార దినోత్సవం సందర్భంగా ఆయన సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీశైలంలో వైభంగా ఆరుద్రోత్సవం

శ్రీశైలం, తెలంగాణ దిశ : శ్రీశైలంలో ఆరుద్రోత్సవాన్ని వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వైభవంగా స్వర్ణ రథోత్సవం జరిగింది. వేకువ జామున శ్రీమల్లికార్జున స్వామికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు స్వర్ణ రథంపై కొలువైన స్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేసి అర్చకులు మంగళహారతులు సమర్పించారు. భక్తుల శివ నామస్మరణలు, కళాకారుల నృత్య సందడి నడుమ ఆలయ మాడ వీధుల్లో స్వామిఅమ్మ వార్లకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాంచరణ్ నయా ప్లాన్ అదిరిందంతే..



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలనుకుంటున్నాడట రాంచరణ్. మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేసుకోబోతున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్నమాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.

# పవన్ ఇకపై సినిమాలు చేయడా..?




'హరిహర వీరమల్లు' సినిమా ప్రమోషన్లలో భాగంగా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తోన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తన భవిష్యత్తు ప్రణాళికలు స్పష్టం చేశారు. "భవిష్యత్తులో రాజకీయాలా, సినిమాలా?" అనే ప్రశ్నకు, పవన్ కళ్యాణ్ స్పష్టంగా.. "రాజకీయాలకే నా తొలి ప్రాధాన్యత అని చెప్పుకొచ్చారు. దాని తర్వాత సినిమాలు అని అన్నారు. నాకు వచ్చింది సినిమాల్లో నటించడమే. నాకు అన్నం పెట్టింది, బతుకుదెరువు ఇచ్చింది కూడా సినిమాలే అని పవన్ అన్నారు. రాజకీయాల్లో బిజీగా ఉండడం వల్ల ఇప్పటికే మూడు సినిమాలు ఆగిపోయాయి. నా వల్ల నిర్మాతలు నష్టపోకూడదన్న ఉద్దేశంతో, డేట్స్ అడ్జస్ట్ చేసుకుని షూటింగుల్లో పాల్గొంటున్నా. 'హరిహర వీరమల్లు' సినిమాకు అయితే ఐదేళ్లుగా నిర్మాణం సాగుతోంది. ఈ సినిమాకోసం నిర్మాత ఏఎం రత్నం చాలా త్యాగాలు చేశారు. ఆయన్ను ఆదుకోవాలన్న ఉద్దేశంతోనే ప్రమోషన్లలో భాగమవుతున్నా. సినిమా హిట్ అవుతుందా లేదా అన్నది తర్వాతి విషయం. కానీ మొదట అది రిలీజ్ అవ్వాలి. ఈ సినిమా విజయవంతమవుతుందన్న నమ్మకం నాకుంది అన్నారు.సినిమాలపై ప్రేమ ఉన్నప్పటికీ, ఇకపై నటనకు అంత సమయం కేటాయించలేనని పవన్ చెప్పారు. "ఓ వైపు డిప్యూటీ సీఎం పదవిలో బాధ్యతలు, మరోవైపు జనసేన పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యం. సినిమాల్లో నటించాలంటే కనీసం రెండు, మూడేళ్లు పడుతుంది.ప్రస్తుతం నటుడిగా కాకపోయినా, నిర్మాతగా సినిమాల్లో కొనసాగాలని అనుకుంటున్నా. సినిమాలు నా ఇంధనం. నిర్మాతగా మారితే, ఇండస్ట్రీతో టచ్‌లో ఉండగలుగుతాను. డబ్బులూ వస్తాయి. నాకు వేరే వ్యాపారాలేమీ లేవు కాబట్టి, సినిమాలే దిక్కు అని వివరించారు. ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి, పూర్తిగా రాజకీయాల్లోకి వెళ్లడం నా టార్గెట్. హరిహర వీరమల్లు సినిమాలో నేను కోహినూర్ వజ్రం కోసం పోరాడే యోధుడిగా కనిపిస్తా. ఇది ఔరంగజేబు హింసా పాలనపై ఆధారపడిన కథ" అని వివరించారు. అయితే పవన్ తాజా వ్యాఖ్యలు ఆయన అభిమానులను కొంత నిరాశపరిచినప్పటికీ, గతంలో కూడా ఇటువంటి ప్రకటనల తర్వాత సినిమాల్లోకి తిరిగొచ్చిన సందర్భాలు ఉన్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. చూడాలి మరి రానున్న రోజులలో పవన్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో..!

# యాక్టింగ్‌లో ఆ ఇద్దరు మాస్టర్స్..!



షరతుల చిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై 'స్పిరిట్' అవకాశాన్ని చేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే.. రీసెంట్‌గా అల్లుఅర్జున్, అట్లీ సినిమాకు సైన్‌చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభామకు.'కల్కి 2898ఏడీ'లో ప్రభాస్..అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కి చెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే.. దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు. టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ. రీసెంట్‌గాఓఇంటర్వ్యూలో 'నేను టాలీవుడ్‌లో మహేష్, తారక్‌ల అభిమానిని. వారిద్దరూ నటనలో మాస్టర్స్. వారితో కలిసి నటించాలనుంది.'అంటూ పేర్కొన్నది. దీపికానోటి వెంట మహేష్, తారక్‌ల ప్రస్తావన రావడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైం ది. గతంలో టాలీవుడ్‌లో మీకెవరు తెలుసు? అనడిగితే 'మహేష్' అని అదోలా నవ్వుతూ.. మిగతా హీరోలెవరూ తెలీనట్టు ప్రవర్తించిన దీపిక.. ఇప్పుడు టాలీవుడ్ హీరోలకు భజన చేయడం చూసి.. 'మార్పు మంచిదే' అంటూ వెటకారంగా కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.

# 'కరుప్పు' టీజర్ వచ్చేసింది...




తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటులలో కథానాయకుడు సూర్య ఒకరు. ఆయన నటించిన ప్రతి సినిమా ఇక్కడ కూడా విడుదలవుతుంది. అంతేకాదు, వైవిధ్యానికి పెద్ద పీట వేస్తూ ఆసక్తికర చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తారు.
ఇప్పటికే తెలుగు దర్శకుడు వెంకి అట్లూరితో సినిమా చేస్తున్న సూర్య తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో కరుప్పు అనే సినిమా చేస్తున్నాడు. నేడు సూర్య బర్త్‌డే కావడంతో మూవీ నుంచి టీజర్‌ను వదిలారు మేకర్స్. 'నా పేరు సూర్య.. నాకు ఇంకోపేరు కూడా ఉంది', 'ఇది మన టైమ్' అంటూ సూర్య తన వింటేజ్‌లుక్‌లో అదరగొడుతున్నాడు. జై భీమ్ తర్వాత మళ్లీ ఈ చిత్రంలో సూర్య మరోసారి న్యాయవాది పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ మూవీకి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు. త్రిష కథానాయికగా నటిస్తుంది.

# రష్మీ ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకుంది

జబర్దస్త్ హాట్ యాంకర్ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందం, అభినయం ఉన్న ఈ భామ.. హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఛాన్స్ లు మాత్రం దక్కడం లేదు. అయినా కూడా అడపాదడపా హీరోయిన్ గా కనిపిస్తూనే ఉంది. జబర్దస్త్ నుంచి వెండితెరకు వచ్చిన అనసూయ.. ప్రస్తుతం ఎంత బిజీగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, రష్మీ మాత్రం జబర్దస్త్ ను వదలకుండా యాంకర్ గా కొనసాగుతూనే సినిమాల్లో కూడా బిజీగా మారింది. ఇక నిత్యం రష్మీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూనే ఉంటుంది. ముఖ్యంగా జంతు ప్రేమికురాలు అయినా రష్మీ.. వాటికి ఏదైనా అయితే మాత్రం అస్సలు తట్టుకోలేదు. వాటిని సంరక్షించాలని కోరుతూ ఉంటుంది. మూగ జీవాలు అంటే ఆమెకు ప్రాణం. అయితే ఈమధ్యనే రష్మీకి సర్జరీ జరిగిన విషయం తెల్సిందే. దానివలన ఆమె కొన్నిరోజులు వృత్తికి దూరమయ్యినట్లు కూడా తెలిపింది. అయితే తాజాగా రష్మీ మరో కఠిన నిర్ణయాన్ని తీసుకుంది. వృత్తితో పాటు సోషల్ మీడియాకు కూడా ఆమె ఒక నెలరోజులు దూరంగా ఉండనున్నట్లు తెలిపింది. 'హలో అందరికీ నెల రోజుల పాటు అవసరమైన డిజిటల్ డిటాక్స్ తీసుకుంటున్నాను. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొన్ని అవరోధాలను ఎదుర్కొంటున్నాను. నేను మీ అందరికీ మాట ఇస్తున్నాను. కచ్చితంగా నేను ధృడంగా తిరిగివస్తాను. నేను నా శక్తిని పునరుద్ధరించుకోవాలి. నన్ను నేను మెరుగుపరుచుకోవాలి. నాకు ఏది కావాలి.. ఎలాంటివి కావాలని నా ఆత్మా పరిశీలన చేసుకోవద్దని సమయం పడుతుంది. అందరూ నేను బలంగా ఉన్నానని అనుకుంటారు. కానీ, నేను కూడా చాలా కృంగిపోయాను. వాటన్నింటిని సరిదిద్దుకోవాలి. నేను ఉన్నా లేకున్నా మీ ప్రేమ నాపై ఎల్లప్పుడూ ఉంటుందని ఆశిస్తున్నాను' అంటూ రాసుకొచ్చింది. అంతేకాకుండా ఏదీ శాశ్వతం కాదు. ఈ కాలం గడిచిపోతుంది' అంటూ చెప్పుకొచ్చింది. రష్మీ పోస్ట్ వెనుక ఆంతర్యం ఏంటి.. ? నిజంగానే డీటాక్స్ కోసం ఈ నిర్ణయం తీసుకుందా.. ? లేక వేరే ఏదైనా కారణమా అనేది తెలియాల్సి ఉంది.



# కొత్తగా తల్లి అయిన వారికి తక్కువ పని గంటలుండాలి : విద్యాబాలన్



సినీ పరిశ్రమలో పని గంటలపై జరుగుతున్న చర్చ ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ నటి విద్యాబాలన్ ఈ అంశంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా.. ఇటీవల నటి దీపికా పదుకొనే, దర్శకుడు సందీప్ రెడ్డి వంగాల మధ్య 'స్పిరిట్' సినిమా విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో, విద్యాబాలన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తాజాగా 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యాబాలన్ మాట్లాడుతూ.. పరిశ్రమలో కొత్తగా తల్లి అయిన హీరోయిన్‌లకు లేదా ఇతర రంగాలలో చేసే ఆడవారికి సౌకర్యవంతమైన, తక్కువ పని గంటలు ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది. దీనివలన తల్లి బిడ్డతో గడపడంతో పాటు తనను తాను మేనేజ్ చేసుకుంటుందని విద్యా చెప్పుకొచ్చింది. అలాగే ఇటీవల పరిశ్రమలో తక్కువ పనిగంటలు. అనుకూలమైన వర్కింగ్ అవర్స్ కావాలని కోరుతున్నారు. ఇది కూడా సరైనదే అని అనుకుంటున్నాను. అయితే నా విషయంలో నేను చేసే సినిమాలకు, ఎనిమిది గంటలు మాత్రమే షూట్ చేయలేము. నేను ఇప్పుడు తల్లిని కాదు కాబట్టి, నాకు 12 గంటల షిఫ్ట్ చేయడానికి అభ్యంతరం లేదు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ షూటింగ్ చేసిన నేను జాయిన్ అవుతానంటూ విద్యా ఇంటర్వ్యూలో తెలిపింది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215